


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 81 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా శనివారం 4 ఏప్రిల్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 81 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NTR DIST, SAT 4 APRIL 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur



## అమరావతిపై చంద్రబాబు మాట తప్పారు

- అమరావతిని రెండేళ్లలో పూర్తి చేస్తానని చంద్రబాబు చెప్పారన్న శ్రీకాంత్ రెడ్డి
- ఇప్పడు అది నిరంతర ప్రక్రియ అంటున్నారని విమర్శ
- జగన్ తెచ్చిన 17 మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపాటు

మిగతా 2లో

## మరింత చమురు కావాలా... మేం సరఫరా చేస్తాం!

### భారత్‌కు రష్యా ఓపెన్ ఆఫర్



- పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో భారత్‌కు రష్యా కీలక ఆఫర్
- చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాను పెంచేందుకు సిద్ధమని వెల్లడి
- రష్యా ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ భారత పర్యటనలో చర్చలు
- ఇటీవల తగ్గిన దిగుమతులు మళ్లీ పెరిగే అవకాశం
- భారత్ ఇంధన భద్రతకు భరోసా ఇచ్చే పరిణామం

పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్న వేళ, భారత్‌కు రష్యా కీలకమైన ప్రతిపాదన చేసింది. దేశీయ అవసరాల కోసం క్రూడ్ ఆయిల్, ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్ జీ) సరఫరాను మరింత పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. భారత పర్యటనలో ఉన్న రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ఏప్రిల్ 2న ఢిల్లీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా

మిగతా 2లో



## మాపై వివక్ష చూపారు

### ఉపరాష్ట్రపతికి వైసీపీ ఎంపీల ఫిర్యాదు

- అమరావతికి చట్టబద్ధత బిల్లును ఆమోదించిన పార్లమెంట్
- రాజ్యసభలో తమకు 5 నిమిషాల సమయం మాత్రమే ఇచ్చారన్న వైసీపీ ఎంపీలు
- అమరావతి రైతులకు జరిగే న్యాయంపై బిల్లులో స్పష్టత లేదని విమర్శ

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి బిల్లుపై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో తమకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదని వైసీపీ ఎంపీలు ఆరోపించారు. రాజ్యసభలో తమ పార్టీకి ఏడుగురు ఎంపీలు ఉన్నప్పటికీ, కేవలం 5 నిమిషాలు మాత్రమే సమయం

మిగతా 2లో

## ఇరాన్ గడ్డపై కూలిన ఎఫ్-35...

### పైలట్ ను కాపాడేందుకు అమెరికా విఫలయత్నాలు?

- ఇరాన్‌లో కూలిపోయిన ఎఫ్-35 పైలట్ కోసం అమెరికా గాలింపు
- బ్లాక్ హాక్ హెలికాప్టర్లతో వెదుకులాట.. విఫలమైన ప్రయత్నాలు
- అమెరికా పైలట్‌ను ఇరాన్ దళాలు అదుపులోకి తీసుకున్నట్టు కథనాలు
- రెండో అమెరికా ఎఫ్-35 ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్టు ప్రకటించిన ఇరాన్
- గత వారం కూడా ఎఫ్-16, డ్రోన్‌ను కూల్చివేసినట్లు తెలిపిన ఐఆర్‌జీసీ

మిగతా 2లో





## కార్బైడ్ మామిడి పండ్లతో జాగ్రత్త...


### సీపీ సజ్జనార్ కీలక హెచ్చరిక

- కృత్రిమంగా పండిస్తున్న మామిడి పండ్లతో జాగ్రత్తగా ఉండాలని సజ్జనార్ హెచ్చరిక
- కాల్షియం కార్బైడ్ వాడకం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలని వెల్లడి
- సహజ, కల్తీ పండ్ల మధ్య తేడాలను గుర్తించాలని ప్రజలకు సూచన
- కల్తీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామన్న హైదరాబాద్ పోలీసులు
- సమాచారం ఉంటే డయల్ 100 లేదా హెచ్-ఫాస్ట్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి

మిగతా 2లో

# వాళ్లు నాశనం చేశారు... మేము శాసనం చేశాం

- ఏపీ ప్రజలకు ద్రోహం చేసిన ఏకైక పార్టీ వైసీపీ అంటూ చంద్రబాబు విమర్శలు
- 11 సీట్లకు పరిమితమైనా వైసీపీకి బుద్ధి రాలేదని మండిపాటు
- తెలంగాణ కు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతికి పార్లమెంట్ ఆమోదం దక్కడం చారిత్రాత్మక ఘట్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలపడం విశేషమని, రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిన ఏకైక పార్టీ వైసీపీయేనని ఆయన దుయ్యబట్టారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలని చూసిందని, కానీ తాము అదే అమరావతిని రాజధానిగా చేస్తూ శాసనం చేశామని సీఎం గర్వంగా ప్రకటించారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేస్తూనే... విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. విభజన సమయంలో కూర్చోవడానికి కార్యాలయం కూడా లేని పరిస్థితి నుంచి, నేడు ఒక సుస్థిర రాజధానిని నిర్మించుకోగలిగామని గుర్తుచేసుకున్నారు. 11 సీట్లకు పరిమితమైనా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని చంద్రబాబు మండిపడ్డారు. రాజధానిని నిర్ణయించే అధికారం పార్లమెంటుకు లేదనడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. సైబరాబాద్ అభివృద్ధి సమయంలోనూ ఇలాగే విమర్శలు వచ్చాయని, కానీ నేడు అది హైదరాబాద్‌కే తలమానికంగా మారిందని ఉదాహరణగా చెప్పారు. సింగపూర్ వంటి సంస్థలపై అవినీతి ఆరోపణలు చేసి రాష్ట్రం నుంచి గత వైసీపీ ప్రభుత్వం తరిమేయడం దారుణమని ధ్వజమెత్తారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినా, తెలంగాణకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రానికి 9 ఏళ్లు సీఎంగా పనిచేసిన అనుభవంతో, రెండు రాష్ట్రాల ప్రజల కోసమే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని చెప్పారు. తెలంగాణ ప్రజల గౌరవాన్ని తగ్గించే పని తానెప్పుడూ చేయనని, వారి పట్ల ఎల్లప్పుడూ గౌరవంతో ఉంటానని తెలిపారు.



## అమరావతికి 200 ఏళ్లు పడుతుంది

### చంద్రబాబుపై రాచమల్లు విమర్శలు

- 2014లో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు దోపిడీకే పరిమితం అయిందన్న రాచమల్లు
- బంగారు పండించే 50 వేల ఎకరాలను దుర్మార్గంగా లాక్కున్నారని మండిపాటు
- అమరావతి కోసం గత ఏడేళ్లలో చంద్రబాబు రూ. 80 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ కుంభకోణానికి పాల్పడుతున్నారని వైసీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేవతల రాజధాని నిర్మిస్తామంటూ 2014లో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు కేవలం భూ దోపిడీకే పరిమితమైందని ఆయన ఆరోపించారు. బంగారు పండించే 50 వేల ఎకరాల భూములను రైతుల నుంచి దుర్మార్గంగా లాక్కున్నారని మండిపడ్డారు. రెండు లక్షల కోట్ల వ్యయంతో లక్ష ఎకరాల్లో నిర్మాణం చేపడతామన్న బాబు, గత ఏడేళ్లలో కేవలం 80 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. ఇదే వేగంతో వెళితే రాజధాని పూర్తి కావడానికి 200 ఏళ్లు పడుతుందని ఎద్దేవా చేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని చెప్పి, ఇప్పటికే వేల కోట్లు

మిగతా 2లో



### స్పేస్ ఎక్స్ 'ఫాల్కన్9'కు పోటీగా

## చైనా భారీ రాకెట్ ప్రయోగం... విఫలం

- వాణిజ్య అంతరిక్ష పరిశోధన ప్రయోగాల్లో చైనాకు గట్టి ఎదురుదెబ్బ
- ప్రైవేటుగా అభివృద్ధి చేసిన తియాన్‌లాంగ్3 ప్రయోగం
- సాంకేతిక లోపం కారణంగా నింగిలోకి దూసుకెళ్లిన కొన్ని నిమిషాల్లో విఫలం

మిగతా 2లో

## ఇంత జరిగినా జగన్ తీరు మారలేదు

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి జగన్ జై కొట్టారన్న గంటా
- అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర భవిష్యత్తును వెనక్కి నెట్టారని మండిపాటు
- ఏప్రిల్ 15లోపు గూగుల్ సంస్థకు శంకుస్థాపన ఉంటుందని వెల్లడి

మిగతా 2లో



### కొండాపూర్ పబ్‌పై ఈగల్ టీమ్ దాడులు ..

## 8 మందికి డ్రగ్స్ పాజిటివ్..

- క్వాక్ ఎరీనా పబ్‌పై పోలీసుల దాడి
- 64 మందికి అక్కడికక్కడే పరీక్షలు
- ఆ సమయంలో పబ్‌లోనే ఉన్న హేమ
- నటి హేమకి టెస్ట్‌లు..
- డ్రగ్స్ టెస్టులో తనకు నెగెటివ్ వచ్చిందని వెల్లడి

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

### టు లెట్‌లోనూ కుల సంస్కృతి

ప్రపంచం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతోంది, ప్రపంచ దేశాల మధ్య అభివృద్ధిలో పోటీ సాగుతుంది, ప్రపంచం మొత్తం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లో పురోగతి ఆడిస్తుంటే మన దేశం కుల పిచ్చిలో పోటీ పడుతోంది, ఆధునిక కాలంలో కూడా అనేక చోట్ల కుల దురహంకారాలు కొనసాగుతూనే ఉంటాయి. వేల సంవత్సరాల క్రితం వేద కాలపు వర్ణ వ్యవస్థలో కుల వివక్ష ఉండేది, వీటి పైన అనేక సంఘసంస్కర్తలు ఉద్యమించి కొంత అవగాహన తీసుకువచ్చాక సమాజంలో కొంత మార్పు వచ్చింది. భారతదేశానికి స్వతంత్రం వచ్చినాక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ రచన కమిటీ ఏర్పడింది, ఈ రాజ్యాంగ కమిటీ దేశంలో ఉన్న ప్రజలందరూ సమానమనీ, ఎలాంటి కుల మత లింగ ధనిక పేద వివక్ష ఉండరాదు ఆని తెలియజేస్తూ రాజ్యాంగాన్ని రూపొందించింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు గడిచినా దేశంలో కుల వివక్ష అనేది కొనసాగుతూనే ఉంది, గతంలో నగరాల్లో కానీ పట్టణంలో కానీ రూముల అద్దె కోసం వేళితే అన్ని వివరాలు చెప్పిన తర్వాత, మీ పేరేంటి మీరు ఏం పని చేస్తారూ మీది ఎక్కడ అంటూ ప్రశ్నలు సంధిస్తూ కులాన్ని వెతికేవారు, అయినా స్పష్టత రాకపోతే మీరు ఏ కులం అంటూ అడిగేవారు. పలాన కులం అనగానే మొహం మీదే నిరాకరించే వారు. గతంలో సమాజంలో అవగాహన లేక అసమానతలు, కుల వివక్షలు కొనసాగాయి అనుకుంటే, నేటి తరంలో కూడా కులం ఆధారంగా రూములు అద్దె ఇవ్వటం చూస్తుంటే భారత దేశం ఎటు పోతోంది అని విచారమేస్తుంది, టూ లెట్‌లో కుల సంస్కృతి ఈ మధ్య మళ్ళీ దర్శనిస్తోంది. పట్టణంలో ఒక యజమాని టూ లేట్ బోర్డ్ పెట్టటమే కాకుండా దాంట్లో పలాన మతం, కులం వారికి మాత్రమే అంటూ పేర్కొనటం విడ్డూరం, దాంట్లో హిందువులు మాత్రమే అని అనటం హిందువులలో నో ఎస్సీ, ఏస్టీ అని పెట్టటం ఎంత దుర్మార్గం, ఇది ఒక వర్గం వారిని అవమానించటమే. ఎస్సీ ఎస్టీలు హిందూ మతంలో భాగమే. ఇళ్లు హిందూ మతం వారికే అన్నప్పుడు వీళ్లూ హిందువులే కదా అద్దెకు ఎందుకు నిరాకరిస్తున్నారు నో ఎస్సీ, ఏస్టీ అని పెట్టటం అంటే వారు హిందువులు కారు అనటమే అవుతుంది. దీన్ని బట్టి దేశంలో ఇంకా కుల వివక్ష అనేది పెరుగుతుందే తప్ప తగ్గడంలేదు అని స్పష్టంగా కనిపిస్తుంది, ఇంటి యజమానికి కూడా భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుంది, కానీ బావ ప్రకటన స్వేచ్ఛ (ఆర్టికల్ 19(1)జీ ) అనేది హద్దు మీరకూడదు కదా. రాజ్యాంగం ఏం చెబుతోంది అంటే కుల జాతి వివక్షలను వ్యక్తపరచడం నేరంగా భావిస్తుంది, ఇలా బహిరంగంగా ఎస్సీ ఎస్టీలకు ఇవ్వం అని వ్యక్తపరచడం ద్వారా సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారు, ఎస్సీ ఎస్టీలు ఇక్కడ పుట్టి పెరిగిన భారతీయ హిందువులే కదా, ఎక్కడో వేరే దేశంలో ఉన్న హిందువుల పైన దాడిని ఖండిస్తూ సానుభూతి తెలియజేసే వారు, ఈ దేశ ఎస్సీ ఎస్టీ హిందువుల పైన కుల వివక్ష చూపించడం సమంజసమా మన తోటి వారిని మనమే అవమానించుకుంటూ మళ్లీ వేద కాలంలోకి వెళ్దామా! ఇలా వివక్షలు కొనసాగుతూ ఉంటే దేశం ఎలా పురోగతి సాధిస్తుంది? ఎలాంటి వివక్షలు లేని సమాజాన్ని నిర్మించడంలో అందరూ భాగస్వాములు అవ్వాలి, అందరూ సమానమనే అవగాహనతో ఇలాంటి కుల ఆధారిత వివక్షలను అరికట్టాలి. అందరం ఒకటే అనే భావన కలగాలి.

# ఇంత జరిగినా జగన్ తీరు మారలేదు

పార్లమెంట్ సాక్షిగా అమరావతికి రాజధానిగా చట్టబద్ధత లభించడాన్ని స్వాగతిస్తూ మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి జై కొట్టిన జగన్, అధికారం రాగానే మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు వెనక్కి నెట్టారని విమర్శించారు. 151 సీట్ల నుండి 11 సీట్లకు పడిపోయినా జగన్ తీరు మారలేదని, కనీసం రాజధాని తీర్మానం కోసం జరిగిన అసెంబ్లీ సమావేశానికి కూడా ఆయన హాజరుకాకపోవడం దారుణమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని గంటా అన్నారు. ఏప్రిల్ 15లోపు ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ సంస్థకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం ఉండబోతోందని ఆయన ఒక కీలక సమాచారాన్ని వెల్లడించారు. అమరావతి, ఉత్తరాంధ్ర ప్రాంతాలు ఐటీ రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం లభించడంతో ఇకపై ఎవరూ అమరావతిని కదిలించలేరని, ఇది ఆంధ్రుల కలల రాజధానిగా అభివృద్ధి చెందుతుందని గంటా స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు రైతులు చేసిన పోరాటం వృథా కాలేదని, చివరకు న్యాయమే గెలిచిందని ఆయన పేర్కొన్నారు.

# అమరావతిపై చంద్రబాబు మాట తప్పారు

రాజధానిపై చంద్రబాబు మాట మారుస్తున్నారని వైసీపీ నేత శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. అమరావతిని రెండేళ్లలో పూర్తి చేస్తానన్న వ్యక్తి, ఇప్పుడు అది 'నిరంతర ప్రక్రియ' అనడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. శ్రీకృష్ణ, శివరామకృష్ణన్ కమిటీలు అమరావతిని రాజధానిగా చెప్పలేదని, కేవలం ఇన్సైడర్ ట్రేడింగ్ కోసమే చంద్రబాబు కమిటీల పేర్లు వాడుతున్నారని ఆరోపించారు.

అమరావతిని 'దేవతల రాజధాని' అంటున్న బాబు, పరమశివుడు తిరుగాడిన కర్నూలుకు హైకోర్టు రాకుండా అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాజెక్టులను తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనం చదరపు అడుగు రూ. 4 వేలకు కడితే, అమరావతిలో రూ. 12 వేలు ఎందుకు ఖర్చు చేస్తున్నారని నిలదీశారు. ప్రస్తుతం ఉన్న నగరాలను ఈ సొమ్ముతో అభివృద్ధి చేస్తే ఎంతో సంపద సృష్టించేవాళ్లమన్నారు. విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రైవేటు సంస్థల కోసం వెంపర్లాడే బాబు, జగన్ తెచ్చిన 17 మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు.

మిగతా రాష్ట్రాల్లాగే మనకూ ఒక మంచి నగరం ఉండాలని వైజాగ్ గురించి జగన్ చెబితే నానా యాగీ చేశారని విమర్శించారు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం వంటి నగరాలను తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేసే అవకాశం ఉన్నా చంద్రబాబు పట్టించుకోలేదని మండిపడ్డారు. చట్టబద్ధత పేరుతో అమరావతిని కేంద్రం చేతుల్లో పెట్టి రాష్ట్రానికి అన్యాయం చేశారని మండిపడ్డారు.

# అమరావతికి 200 ఏళ్లు పడుతుంది

- మొదటి పేజి తరువాయి

అప్పులు చేశారని, చదరపు అడుగుకు రూ. 4 వేలు ఖర్చయ్యే చోట రూ. 14 వేలు చూపిస్తూ నిధులు దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. అమరావతి నిర్మాణం కేవలం బేతాళ కథల వంటిదని, చంద్రబాబు హయాంలో ఇది ఎప్పటికీ పూర్తి కాదని రాచమల్లు స్పష్టం చేశారు.

## స్పేస్ ఎక్స్ 'ఫాల్కన్9'కు పోటీగా చైనా భారీ రాకెట్ ప్రయోగం... విఫలం

చైనా సొంతంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన రాకెట్ ప్రయోగం విఫలమైంది. దీనితో వాణిజ్య అంతరిక్ష పరిశోధన ప్రయోగాల్లో చైనాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రైవేటుగా అభివృద్ధి చేసిన శక్తిమంతమైన తియాం లాంగ్-3 ప్రయోగం సాంకేతిక లోపం కారణంగా విఫలమైంది. ఇది నిర్దేశిత కక్ష్యలోకి వెళ్లలేకపోయినట్లు సంబంధిత సంస్థ తెలిపింది. బీజింగ్‌కు చెందిన స్పేస్ పయనీర్ అనే ప్రైవేటు సంస్థ 'స్పేస్ ఎక్స్' ఫాల్కన్9కు పోటీగా ఈ భారీ రాకెట్‌ను అభివద్ధి చేసింది. దీనిని ఈరోజు డాంగ్‌ఫెంగ్ కమర్షియల్ ఏరోస్పేస్ ఇన్నోవేషన్ కేంద్రం నుంచి ప్రయోగించగా, నింగిలోకి దూసుకెళ్లిన కొన్ని నిమిషాల్లోనే విఫలమైంది. ఇది ఫెయిల్ కావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు స్పేస్ పయనీర్ వెల్లడించింది. తదుపరి మిషన్ విజయవంతమయ్యేలా కృషి చేస్తామని తెలిపింది.

# ఇరాన్ గడ్డపై కూలిన ఎఫ్-35...

## పైలట్ ను కాపాడేందుకు అమెరికా విఫలయత్నాలు?

ఇరాన్ గగనతలంలో తమ ఎఫ్-35 ఫైటర్ జెట్ కూలిపోవడంతో, అందులోని పైలట్‌ను కాపాడేందుకు అమెరికా ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ఇరాన్ మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. పశ్చిమ ఇరాన్‌లోని కోగిలుయే, బోయర్-అహ్మద్ ప్రావిన్సులలో అమెరికా దళాలు శుక్రవారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయని తెలిపింది. బ్లాక్ హాక్ హెలికాప్టర్లు, సీ-130 హెర్క్యులస్ విమానాలతో గాలిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు వారి ప్రయత్నాలు ఫలించలేదని ఈ మేరకు ఓ కథనాన్ని ప్రచురించింది. సెంట్రల్ ఇరాన్‌లో తమ అధునాతన రక్షణ వ్యవస్థతో అమెరికాకు చెందిన రెండో ఎఫ్-35 ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) శుక్రవారం ప్రకటించింది. లేకెన్‌హీత్ స్క్వాడ్రన్‌కు చెందిన ఈ యుద్ధ విమానం పూర్తిగా ధ్వంసమై కూలిపోయిందని తెలిపింది. అయితే, దాడి నుంచి తప్పించుకున్న పైలట్ పారాచూట్ సాయంతో ఇరాన్ భూభాగంలోనే ల్యాండ్ అయినట్లు సమాచారం. పైలట్ బతికే ఉంటాడని భావిస్తున్న అమెరికా, అతడిని ఇరాన్ సరిహద్దుల నుంచి బయటకు తీసుకురావాలని చూస్తోందని వార్తలు వస్తున్నాయి. అయితే, ఆ పైలట్‌ను ఇరాన్ సైనిక దళాలు ఇప్పటికే అదుపులోకి తీసుకుని ఉండవచ్చని కొన్ని వర్గాలు చెబుతున్నట్లు తస్నిమ్ తన కథనంలో పేర్కొంది.

గత వారం కూడా ఓ అమెరికా ఎఫ్-16 ఫైటర్ జెట్‌ను, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను కూల్చివేసినట్లు ఐఆర్జీసీ ప్రకటించడం తెలిసిందే. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేస్తుండగా, ఇరాన్, దాని మిత్రపక్షాలు కూడా మధ్యప్రాచ్యంలోని అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై ప్రతిదాడులకు దిగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజా ఘటన చోటుచేసుకుంది.

## మరింత చమురు కావాలా... మేం సరఫరా చేస్తాం!

- మొదటి పేజి తరువాయి

సీతారామన్‌లతో మంటురోవ్ సమావేశమయ్యారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీతో కూడా భేటీ అయ్యారు. ఈ చర్చల్లో ఇంధన రంగంలో ద్వైపాక్షిక సహకారం ప్రధాన అంశంగా నిలిచింది. "భారత మార్కెట్‌కు స్థిరంగా చమురు, ఎల్ఎన్జీ సరఫరాను పెంచే సత్తా తమ కంపెనీలకు ఉంది" అని మంటురోవ్ స్పష్టం చేసినట్లు రష్యా అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియా సంక్షోభం తీవ్రమవడంతో, ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి మీదుగా సరఫరాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో రష్యా ప్రతిపాదనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవలి గణాంకాల ప్రకారం, జనవరి 2026లో రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు 19.3 శాతానికి తగ్గాయి. అయితే, ఫిబ్రవరి చివరి నుంచి పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైన తర్వాత భారత్ మళ్లీ రష్యా నుంచి కొనుగోళ్లను పెంచుతోంది. ఇంధనంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, ఎరువులు, కనెక్టివిటీ వంటి ఇతర రంగాల్లోనూ సహకారాన్ని విస్తరించడంపై ఈ సమావేశాల్లో చర్చించారు. గతేడాది భారత్‌కు ఎరువుల సరఫరా 40 శాతం పెంచామని, భవిష్యత్తులోనూ అన్ని విధాలా సహకరిస్తామని మంటురోవ్ తెలిపారు. రష్యా తాజా ప్రతిపాదన భారత్ ఇంధన భద్రతకు భరోసా ఇవ్వడంతో పాటు, ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

# కొండాపూర్ పబ్‌పై ఈగల్ టీమ్ దాడులు ..

# 8 మందికి డ్రగ్స్ పాజిటివ్..

నగరంలోని పబ్‌లలో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కొండాపూర్‌లోని 'క్వాక్ ఏరీనా పబ్'పై ఈగల్ టీమ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలు పబ్‌లో ఉన్నవారందరినీ ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేశాయి.పబ్‌లో పార్టీ జరుగుతున్న సమయంలో ఎంట్రీ ఇచ్చిన పోలీసులు, అనుమానం ఉన్న సుమారు 64 మందికి అక్కడికక్కడే డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం 8 మందికి డ్రగ్స్ తీసుకున్నట్లు పాజిటివ్ అని తేలింది. వీరిలో ఆరుగురు గంజాయి సేవించగా, మరో ఇద్దరు ఇతర రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే నిందితులందరినీ అదుపులోకి తీసుకుని, తదుపరి విచారణ నిమిత్తం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ పార్టీలో టాలీవుడ్ సీనియర్ నటి హేమ కూడా పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. పబ్‌పై దాడి జరిగిన సమయంలో ఆమె అక్కడ ఉండటంతో రకరకాల ప్రచారాలు జరిగాయి. దీనిపై ఆమె తక్షణమే స్పందిస్తూ సోషల్ మీడియాలో ఒక వీడియోను

విడుదల చేశారు. "నాకు నిర్వహించిన డ్రగ్స్ టెస్టులో నెగెటివ్ వచ్చింది. నేను ఏ తప్పూ చేయలేదు. దయచేసి నాపై అనవసరంగా దుష్ప్రచారం చేయవద్దు" అని ఆమె ఆ వీడియోలో స్పష్టం చేశారు. మరోవైపు, నగరంలోని పబ్‌ల యజమానులు నిబంధనలు అతిక్రమించినా, డ్రగ్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. పబ్‌లలో సీసీ కెమెరాల నిఘాతో పాటు నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.

## మాపై వివక్ష చూపారు

- మొదటి పేజి తరువాయి

ఇచ్చారని వారు ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. అదే సమయంలో కేవలం ఇద్దరు ఎంపీలు ఉన్న తెలుగుదేశం పార్టీకి మాత్రం 20 నిమిషాల సమయం కేటాయించడాన్ని వారు తప్పుబట్టారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కానీ తమపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లులో రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు జరిగే న్యాయంపై ఎటువంటి స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. గుంటూరు - మచిలీపట్నం కారిడార్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని జగన్ కోరిన విషయాన్ని వారు ఉపరాష్ట్రపతికి వివరించారు. చట్టసభల్లో తమ గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని, సంఖ్యాబలం ఉన్న పార్టీలకు తగిన సమయం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజధాని విషయంలో తాము సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# కార్బైడ్ మామిడి పండ్లతో జాగ్రత్త...

వేసవి వచ్చిందంటే చాలు, పండ్లలో రారాజైన మామిడి పండ్ల కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, మార్కెట్లో కంటికి ఇంపుగా కనిపించే ఈ పండ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో కృత్రిమంగా పండిస్తున్న మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రజలకు కీలక సూచనలు చేశారు.కొందరు స్వార్థపరులైన వ్యాపారులు, కేవలం కాసుల కక్కుర్తితో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సహజ సిద్ధంగా కాకుండా, కాల్షియం కార్బైడ్ వంటి ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి మామిడి కాయలను పండ్లుగా మారుస్తున్నారని ఆరోపించారు. రోడ్డు పక్కన నిగనిగలాడుతూ, ఒకే రకమైన పసుపు పచ్చ రంగులో ఆకర్షణీయంగా కనిపించే పండ్లను చూసి మోసపోవద్దని సూచించారు. సహజంగా పండిన పండు అన్నిచోట్లా ఒకే రంగులో ఉండదని, కానీ రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండు పైన పసుపుగా ఉన్నా లోపల పచ్చిగా, రుచిహీనంగా ఉంటుందని వివరించారు. ఇలాంటి కల్తీ పండ్లను తినడం ప్రాణాంతకం కాగలదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారని సజ్జనార్ తెలిపారు. వీటిని తినడం వల్ల తక్షణమే గొంతు మంట, కడుపులో వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ రసాయనాలు శరీరంలోకి చేరడం వల్ల దీర్ఘకాలంలో నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు కూడా తలెత్తవచ్చని వివరించారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇలాంటి కల్తీ వ్యాపారాలపై హైదరాబాద్ పోలీస్ విభాగం ఉక్కుపాదం మోపుతోందని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇప్పటికే హెచ్-ఫాస్ట్ (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్) బృందాలు నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండ్ల రూపాన్ని చూసి కాకుండా, సహజత్వాన్ని గమనించి కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అసాధారణ రంగు, రసాయన వాసన, వింత రుచి ఉన్న పండ్లకు దూరంగా ఉండాలన్నారు.

ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు గానీ, హెచ్-ఫాస్ట్ వాట్సాప్ నంబర్ 8712661212కు గానీ ఫిర్యాదు చేయాలని కోరారు.

## ట్రంప్ సంచలన నిర్ణయం.. విదేశీ మందులపై 100 శాతం సుంకం..

### భారత కంపెనీలపై దీర్ఘకాలిక ప్రభావం?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా రంగంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. దేశీయ భద్రత, సరఫరా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను కారణంగా చూపుతూ.. విదేశాల నుంచి దిగుమతి అయ్యే కొన్ని పేటెంట్ ఔషధాలపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికాలోనే మందుల తయారీని ప్రోత్సహించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ఈ పరిణామం ప్రపంచ ఫార్మా మార్కెట్‌తో పాటు, భారత కంపెనీల భవిష్యత్తుపైనా ఆందోళన కలిగిస్తోంది.

**కొత్త ఆదేశాలు ఏం చెబుతున్నాయి?**

ట్రంప్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం విదేశాల నుంచి దిగుమతి అయ్యే పేటెంట్ లేదా బ్రాండెడ్ ఔషధాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు వర్తిస్తాయి. అయితే, అమెరికా ప్రభుత్వంతో "మోస్ట్ ఫేవర్డ్ నేషన్" ధరల ఒప్పందం కుదుర్చుకుని, అమెరికాలో తయారీ యూనిట్లను నిర్మిస్తున్న కంపెనీలకు సుంకాల నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. ధరల ఒప్పందం చేసుకోకపోయినా, అమెరికాలో తయారీ ప్రాజెక్టులు చేపడుతున్న కంపెనీలకు 20 శాతం సుంకం విధిస్తారు. నాలుగేళ్లలో ఈ సుంకం 100 శాతానికి పెరుగుతుంది. ఒప్పందాలు చేసుకోని పెద్ద కంపెనీలకు 120 రోజులు, ఇతర కంపెనీలకు 180 రోజుల గడువు ఇచ్చారు. ఈ లోపు ఒప్పందాలు చేసుకోకపోతే 100 శాతం సుంకాలు అమల్లోకి వస్తాయి. ఇప్పటికే 17 ప్రముఖ ఫార్మా కంపెనీలతో ధరల ఒప్పందాలు కుదిరినట్లు, వాటిలో 13 కంపెనీలు సంతకాలు చేసినట్లు వైట్‌హౌస్ అధికారులు తెలిపారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి







గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 03. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి వివరించగా, వాటిని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరంగా మారిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అర్జీలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను వెంటనే స్పందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు స్పష్టం చేశారు....

# రాజధాని రైతులకు న్యాయం జరిగే వరకు ఏఆర్ఎస్ పోరాటం ఆగదు..




గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 03. రాజధాని అమరావతి పరిరక్షణ కోసం, రైతు ప్రయోజనాల కోసం ఏఆర్ఎస్ పార్టీ చేపట్టిన జెకేఆర్ రిలయన్ దీక్ష విజయవంతంగా 278వ రోజుకు చేరుకుంది. సందర్భంగా పార్టీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచారు. రాజధాని అనేది ఐదు కోట్ల ఆంధ్రుల మనోభావమని, ఇక్కడ అభివృద్ధి జరిగే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఎకరానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి గతంలో ప్రభుత్వం ప్రకటించిన 1250 గజాల ప్లాట్లు రైతుల ప్రస్తుత అవసరాలకు సరిపోవని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. భూములిచ్చిన రైతులకు ఎకరానికి కోటి రూపాయల నగదు లేదా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలుగు రెట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే, భూమిపైనే ఆధారపడి బతుకుతున్న రైతు కూలీల కుటుంబాలను ఆదుకునేందుకు నెలకు 10 వేల రూపాయల జీవన భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నత్తనడకన రాజధాని పనులు గత ఏడు ఏళ్లుగా అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన అత్యంత నిమ్మకు నీరెత్తినట్లు సాగుతోందని ఏఆర్ఎస్ పార్టీ విమర్శించింది. "ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా పనుల్లో వేగం పెరగలేదు. కనీసం కరకట్ట రోడ్డును డబుల్ రోడ్డుగా కూడా మార్చలేకపోవడం విచారకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూనే, క్షేత్రస్థాయిలో పనులు వెంటనే మొదలవ్వాలని, ముఖ్యంగా సెకండ్ కూలింగ్ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని అందరిది.. రాజధాని ప్రాంతాన్ని ఒక కులానికో, వర్గానికో ఆపాదించడం సరికాదని నేతలు పేర్కొన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అధికార, ప్రతిపక్షాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మేలు చేసే పనులను స్వాగతిస్తామని, రైతులకు ఇబ్బంది కలిగితే మాత్రం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఏఆర్ఎస్ పార్టీ హెచ్చరించింది...

# ఆరోగ్యమే మహాభాగ్యం... అదే విజయ రహస్యం

## వాకింగ్, స్విమ్మింగ్ -- ఆరోగ్యానికి సింపుల్ సీక్రెట్

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నర్సరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 03: నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన ఆరోగ్య రహస్యంపై వెల్లడించిన విషయాలు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆరోగ్యం మరియు మానసిక ప్రశాంతత కోసం క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ఎంతో అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఒక సమావేశంలో ఎమ్మెల్యే ని మీ ఆరోగ్య రహస్యం ఏమిటి అని ప్రశ్నించగా, ఆయన క్లుప్తంగా సమాధానం ఇస్తూ --- ప్రతిరోజూ ఉదయం 4:30 గంటలకు లేచి వాకింగ్ చేయడం, అనంతరం ఉదయం 5:30 గంటలకు స్విమ్మింగ్ చేయడం తన రోజువారీ అలవాటుగా కొనసాగిస్తున్నానని అయన తెలిపారు. ఈ రెండు కార్యకలాపాలు తన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, మానసికంగా కూడా ఎంతో ఉల్లాసంగా, ప్రశాంతంగా ఉంచుతున్నాయని అయన చెప్పారు. నా మైండ్ ఎప్పుడూ ఫ్రెష్‌గా ఉండటానికి ఇదే ప్రధాన కారణం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా సేవలో ఎప్పుడూ చురుకుగా ఉండటానికి ఆరోగ్యం ముఖ్యమని, అందుకే తాను ఈ క్రమశిక్షణను ఎప్పటికీ విడిచిపెట్టలేదని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఎమ్మెల్యే ఎంతో ఓర్పు, సహనం తో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేస్తున్నారని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలందరికీ ఎమ్మెల్యే ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే రోజువారీ జీవితంలో వ్యాయామం తప్పనిసరిగా భాగం కావాలని అయన సూచించారు. ముఖ్యంగా ఉదయాన్నే వాకింగ్, స్విమ్మింగ్ వంటి అలవాట్లు అలవరచుకుంటే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అందువల్ల, నరసరావుపేట ప్రజలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు జీవనశైలిని ఆదర్శంగా తీసుకుని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని ఎమ్మెల్యే కోరారు.

# అర్ధరాత్రి వేళ అంబులెన్స్‌లో ప్రసవం

## 108 సిబ్బంది సమయస్ఫూర్తితో తల్లి, బిడ్డ క్షేమం



చిలకలూరిపేట రూరల్, పెన్‌పవర్,ఏప్రిల్ 03: ఎడ్లపాడు : పల్నాడు జిల్లాలో108 సిబ్బంది సమయస్ఫూర్తితో ఒక గర్భిణీకి అంబులెన్స్‌లోనే సుఖప్రసవం జరిగింది. ఎడ్లపాడు మండలం కారచోల గ్రామానికి చెందిన పి. యేసుమ్మ (22) అనే మహిళకు శుక్రవారం అర్ధరాత్రి ప్రసవ నొప్పులు రావడంతో, కుటుంబ సభ్యులు 108కు సమాచారం అంది ంచారు. వెంటనే స్పందించిన ఎడ్లపాడు అంబులెన్స్ సిబ్బంది ఆమెను చిలక లూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో నొప్పులు తీవ్రమయ్యాయి.పరిస్థితినిగమనించిన ఈఎంటి దేవదానం, పైలట్ అల్లాబక్షు వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి, తక్షణ వైద్య సేవలుఅందించారు.ఈ క్రమంలో యేసుమ్మ మగ బిడ్డకు జన్మనిచ్చింది.మొదటి ఇద్దరు ఆడపిల్లల తర్వాత, గుడ్ ఫ్రైడే పర్వదినానమగబిడ్డ పుట్టడంతోఆకుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది.తల్లి,బిడ్డ ప్రాణాలనుకాపాడిన సిబ్బందిని 108జిల్లామేనేజర్నాగదీప్,ఎగ్జిక్యూటివ్ రాజేంద్రప్రసాద్ అభినందించారు. ప్రస్తుతం ఇద్దరూ చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో క్షేమంగా ఉన్నారు.

# గ్రామపంచాయతీలలో ముగిసిన సర్పంచ్ పదవి కాలం

## నేటి నుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన

## నేటి నుంచి మాజీలుగా మారానున్న సర్పంచులు

## కారంపూడి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీడీఓ గంట. శ్రీనివాసరెడ్డి




పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 3:--- గ్రామాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పాలన ఏప్రిల్ రెండవ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనకు జీవో విడుదల చేయడంతో పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. మళ్ళీ ఎన్నికలు జరిగి నూతన సర్పంచ్ లు వచ్చేవరకు గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని తెలుస్తుంది. కారంపూడి మండలనికి సంబంధించి 15 గ్రామపంచాయతీ లకు గాను సర్పంచ్ ల స్థానంలో గజిటెడ్ స్థాయి అధికారులను పంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమించింది. వీరి నియామకంతో ఇప్పటివరకు సర్పంచ్ లుగా కొనసాగినవారు వార్డ్ సభ్యులు సైతం నేటి నుంచి మాజీలు గా మారారు. ఇక పై గ్రామపంచాయతిలో పాలన పరమైన వ్యవహారాలలో ఇక పై సర్పంచ్ ల జోక్యం ఉండదు. ప్రత్యేక అధికారులే గ్రామాలలో పాలన అందించనున్నారు. గ్రామపంచాయతీల వారీగా ప్రత్యేక అధికారుల వివరాలు

భట్టువారిపల్లి : జి. శ్రీనివాసరెడ్డి ఎంపీడిఓ

చిన్నగార్లపాడు : పి. నరసింహారావు మండల వ్యవసాయశాఖ అధికారి

చిన్నకొదమగుండ్ల : పి. నరసింహారావు ఎం. ఏ.ఓ

చింతపల్లి పి. నర్సింహారావు మండల వ్యవసాయశాఖ అధికారి

గాదెవారిపల్లి ఎన్ . శ్రీనివాసరెడ్డి డిప్యూటీ ఎంపీడిఓ

ఇనపరాజుపాల్లి టి. రవికుమార్ ఎం.ఈ.ఓ 2

కాచవరం ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ తహసీల్దార్

కారంపూడి గంట . శ్రీనివాసరెడ్డి ఎంపీడిఓ

లక్ష్మీపురం ఎన్. శ్రీనివాసరెడ్డి డిప్యూటీ ఎంపీడిఓ

మిరియాల ఎన్. శ్రీనివాసరెడ్డి డిప్యూటీ ఎంపీడిఓ

నరమాలపాడు టి. రవికుమార్ ఎంఈఓ 2

ఒప్పిచర్ల కె. శ్రీనివాసరెడ్డి డిప్యూటీ ఎంపీడిఓ

పెద్దకొదమగుండ్ల కె. శ్రీనివాసరెడ్డి డిప్యూటీ ఎంపీడిఓ

పేటసన్నేగండ్ల ఆర్.వెంకటేశ్వర్లు నాయక్ తహసీల్దార్

వేపకంపల్లి ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ తహసీల్దార్

# ఏసుక్రీస్తు త్యాగం మానవాళికి మార్గదర్శకం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నర్సరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 03: మానవాళి పాప ప్రక్షాళన కోసం, లోక కల్యాణార్థం తన ప్రాణాలనే త్యాగం చేసిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. పవిత్రమైన గుడ్ ఫ్రైడే సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరీసోదరీమణులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోక రక్షణ కోసం మరియు శాంతి స్థాపన కోసం క్రీస్తు సిలువపై అనుభవించిన కష్టాలు, చేసిన త్యాగం వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఆ మహనీయుని త్యాగం ప్రపంచ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టమని, ఆయన చూపిన ప్రేమ మరియు సహనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. శత్రువులను సైతం క్షమించాలనే గొప్ప గుణాన్ని ఏసుక్రీస్తు ప్రపంచానికి చాటిచెప్పారని, ద్వేషాన్ని వీడి ప్రేమతో మెలగడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమాజంలోని అణగారిన వర్గాల పట్ల కరుణ కలిగి ఉండాలని, సేవా దృక్పథంతో పేద ప్రజలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆ ప్రభువు ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర దినాన క్రైస్తవ సోదరులందరూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరుపుకోవాలని కోరుతూ, ఏసుక్రీస్తు శాంతి సందేశం ప్రతి ఇంటికీ చేరాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకాంక్షించారు..

# భక్తిశ్రద్ధలతో ఏసుప్రభు శిలువ మార్గ పాదయాత్ర



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 03: యడ్లపాడు:లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రాణత్యాగాన్ని స్మరిస్తూ, 'గుడ్ ఫ్రైడే' పురస్కరించుకొని యడ్లపాడు మండల కేంద్రంలో శిలువ మార్గ పాదయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ఉత్థాన క్రీస్తు దేవాలయ విచారణకర్తలు రెవరెండ్ ఫాదర్ జయ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉత్థాన క్రీస్తు దేవాలయం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర, యడ్లపాడు పురవీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా భక్తులు ఏసుప్రభువు పొందిన కష్టాలను, శ్రమలను స్మరిస్తూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో యడ్లపాడు విచారణ పరిధిలోని జాలాది, మైదవోలు మరియు యడ్లపాడు గ్రామాలకు చెందిన క్రైస్తవ విశ్వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమ విజయవంతంలో ఆర్సీఎం యూత్ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించారు. క్రమశిక్షణతో పాదయాత్రను నిర్వహించి, క్రీస్తు త్యాగ నిరతిని చాటిచెప్పారు. భక్తి గీతాల ఆలాపనలు, ప్రార్థనలతో యడ్లపాడు పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

# ఇళ్లతో పాటు..వీధుల శుభ్రతా ప్రజల బాధ్యతే : ప్రత్తిపాటి

## ఇంటిలోని చెత్తను వీధుల్లో పడేయడం పెద్ద తప్పు.

## ప్రజలు విధిగా చెత్తసేకరణ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలి.

## స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర సాకారం.. ప్రతి ఒక్కరి బాధ్యత.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 03: చిలకలూరిపేట : ప్రజలు తమ ఇళ్లతో పాటు.. వీధులు, రోడ్లను కూడా శుభ్రంగా ఉంచాలని, అది తమ బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సూచించారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేట మండలం రామచంద్రాపురంలో రూ.3.58 లక్షలతో నిర్మించిన చెత్తసంపద తయారీ కేంద్రాన్ని, రూ.10 లక్షలతో నిర్మించిన నూతన సీసీరోడ్డు, డ్రెయిన్లను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో పాల్గొని, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు జీవితాశమయని, అది నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, రాష్ట్ర పౌరులుగా మనంరం మన నాయకుడి గొప్ప ఆలోచనల్ని గౌరవించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను విధిగా పారిశుధ్య కార్మికులు, చెత్తసేకరణ వాహనాలకే అందించాలని, అప్పుడే అందరి ఇళ్లతో పాటు.. మన గ్రామం, రాష్ట్రం శుభ్రంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సాంబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి జాకోబు రాజు, టీడీపీ నాయకులు చిగురుపాటి రాజా, మాజీ సర్పంచి శంకర్ రావు, కమ్మ



సాంబశివరావు, గుత్తికొండ సాంబశివరావు, సుబ్బారావు, యేసు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 03: చిలకలూరిపేట: నియోజకవర్గంలోని గణపవరం గ్రామంలో ఉన్న ఆక్స్‌ఫర్డ్ పాఠశాల 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమాలను ఆయన ఆసక్తిగా వీక్షించి, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా పాఠశాలను విజయవంతంగా నిర్వహిస్తూ, నేటి పోటీ ప్రపంచానికి తగిన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆశయాలను సాకారం చేయడంలో పాటు, పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో పాఠశాల యాజమాన్యం విశేష కృషి చేస్తున్నదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట రాజా రమేష్, నవతరం పార్టీ నాయకులు రావు సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, కందుల రమణ, బత్తినేని శ్రీనివాసరావు, గంగా శ్రీనివాసరావు, వలేటి హిమవంతరావు, పెంట్యాల శేషయ్య, హుస్సేన్ దాదా,





పిల్లి కోటేశ్వరరావు, పాఠశాల యాజమాన్య సిబ్బంది, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

# జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్.

భట్టిప్రోలు, పెన్ పవర్,ఏప్రిల్, 03: రెవిన్యూ గ్రామానికి సంబంధించి ప్రొఫైల్ తయ్యారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం భట్టిప్రోలు మండలం,గోరిగపూడి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోరిగపూడి రెవిన్యూ గ్రామానికి సంబంధించి ప్రొఫైల్ తయ్యారు చేయాలని వి ఆర్ ఓ ను ఆదేశించారు. రెవిన్యూ గ్రామ ప్రొఫైల్ నందు మొత్తం ఎంత భూమి ఉందని తెలుస్తోందని తెలిపారు.అందులో ప్రభుత్వ భూమి ఎంత ఉందని, బర్రెల గ్రౌండ్ కు ఎంత భూమి ఉందని, దేవాలయాలకు సంబంధించి ఎంత భూమి ఉందని వంటి పూర్తి వివరాలు తెలిసే విదంగా మ్యాప్ చేయాలని వి ఆర్ ఓ ను ఆదేశించారు.ఈ గ్రామానికి సంబంధించి 761 పట్టదార్ పాస్ బుక్స్ ఉన్నాయని,అందులో 535 రీసర్వే చేసిన పట్టదార్ పాస్ బుక్స్ ప్రింటింగ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మిగిలినవి రైతులకు సంబంధించి రీ సర్వే పూర్తి అయ్యిన వెంటనే పట్టదార్ పాస్ బుక్స్ ప్రింటింగ్ చేయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది పనితీరును, బయో మెట్రిక్ హాజరు పట్టికను కలెక్టర్ పరిశీలించారు,అందులో బయో మెట్రిక్ వేయని సిబ్బందిని ఎందుకు బయో మెట్రిక్ వేయపోవడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు.బయో మెట్రిక్ వేయని సిబ్బందికి సోకాజ్ నోటీసు ఇవ్వాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. సచివాలయం ద్వారా ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని డిజిటల్ అసిస్టెంట్ ను అడగడంతో వివిధ రకాల సర్టిఫికేట్లు ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ కు తెలిపారు.సచివాలయంలో ఎన్ని కంప్యూటర్లు,ప్రింటర్లు, స్కానరు బయోమెట్రిక్ డివైడర్స్,పింగర్ ప్రింటర్, లామినేషన్,వెబ్ కెమెరా వంటివి ఉన్నాయిని పంచాయతీ సెక్రటరీ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థుల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. అందులో రైతులు రీ సర్వే చేసిన తర్వాత భూమి తగ్గిందని అర్జీలు కలెక్టర్



అందజేశారు. బి.వెంకటేశ్వర రావు,రైతు భూమి రీ సర్వే చేసిన తర్వాత రెండు సెంట్లు తగిందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆ రైతు భూమి వద్దకు వెళ్లి పరిశీలించి ఎందుకు రెండు సెంట్లు తగ్గిందని సర్వేయర్ ను అడగా అందులో మొక్క జొన్న వేసియున్నారని చెప్పడంతో మళ్ళీ ఒక్కసారి రీసర్వే చేయాలని సర్వేయర్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా భూ రికార్డ్స్ సర్వేయర్ శాఖ ఏ డి.శేషగిరిరావు,ఆర్డీఓ బి.శ్రీదేవి,ఇంచార్జి తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్డీవో బి శ్రీదేవి పంచాయతీ సెక్రటరీ,వి ఆర్ ఓ,సర్వేయర్ సచివాలయా సిబ్బంది రైతులు,గ్రామస్థులు తదితరులున్నారు.

# బకాయిల విడుదల ద్వారా ఉద్యోగులలో ఆర్థిక భరోసా.....

# ఎన్జీజీవో నగర అధ్యక్షులు సిహెచ్ సివిఆర్ ప్రసాద్...

విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 03, గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, పెన్షన్ దారులకు ప్రభుత్వం నుంచి రావలసిన వివిధ ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను దశలవారీగా ప్రభుత్వం పరిష్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చాలావరకు ఊరట లభించిందని ఏపీ ఎన్జీజీవో నగర శాఖ అధ్యక్షుడు సిహెచ్ సివిఆర్ ప్రసాద్, కార్యదర్శి ఎస్.కె. నజీరుద్దీన్ లు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉద్యోగులు, పెన్షనర్లు, పోలీసు శాఖ సిబ్బంది కి పాత బకాయిల చెల్లింపు కు 7059 కోట్ల విడుదల చేయడం తమ సంఘ రాష్ట్ర నాయకత్వం అనుసరిస్తున్న సామరస్య పూర్వక సంప్రదింపుల ద్వారా నే సాధ్యమైందన్నారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామమన్నారు. తమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్, డివి రమణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించడంలో సాధించిన విజయానికి ప్రతిఫలమే ఈ బకాయిల విడుదలగా రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి భావిస్తున్నారన్నారు. కొండలా పెరిగిపోయిన బకాయిలను రాష్ట్ర నాయకత్వం ఒక్కొక్క రాతి ముక్కను తొలగిస్తున్న తరహాలో సహనంతో వ్యవహరించడంతోనే గతంలో కూడా 13 వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం నుంచి రాష్ట్ర నాయకత్వం రాబట్టగలిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను దశలవారీగా చెల్లిస్తున్నప్పటికీ ఈ చెల్లింపులలో మరింత వేగం పెరగాలని ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళనను అర్థం చేసుకోవడం అభినందనీయమన్నారు. తమ ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఉద్యోగుల సాధక బాధకాలను ప్రత్యేక శ్రద్ధతో



పరిష్కరించడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, ప్రభుత్వంతో సామరస్య పూర్వకంగా చర్చించి సమస్యల పరిష్కారమే తమ రాష్ట్ర నాయకత్వం లక్ష్యం అన్నారు. అవసరమైన సందర్భాలలో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఆందోళనలకు సైతం నగర శాఖ నాయకులు సిద్ధంగా ఉంటారన్నారు. ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ నిరంతర పోరాటం, నిర్విరామ కృషి, రాష్ట్ర ప్రభుత్వ సానుకూల వైఖరి కలిసి ఉద్యోగులకు మేలు చేసే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయని వారు పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కుల కోసం, ఉద్యోగుల సంక్షేమం కోసం ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అలుపెరగని కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎ.విద్యాసాగర్ డి వి రమణలకు ఉద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాట్లు సివిఆర్ ప్రసాద్, నజీరుద్దీన్ లు తెలిపారు.....

# ముత్యం బిందు కంటి ఆపరేషన్ శిబిరం





భట్టిప్రోలు, పెన్ పవర్ ఏప్రిల్, 03: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామం (మోటూరు పాలెం)లో కెవికెఎస్ ప్రసాదరావు కొల్లి లక్ష్మీరాణి మరియు కుటుంబ సభ్యుల నేతృత్వంలో, పమిడిముక్కల దుర్గా శ్రీనివాసరావు పర్యవేక్షణలో శంకర నేత్రాలయ వారి ఆధ్వర్యంలో ఎం ఈ ఎస్ యు--హైదరాబాద్ ఆధ్వర్యంలో 9 రోజులు పాటు జరిగే ఉచిత కంటి పరీక్ష మరియు ముత్యం బిందు ఆపరేషన్ శిబిరంను మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు శుక్రవారం ప్రారంభించారు. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ నేత్ర శిబిరాన్ని స్వగ్రామంపై ఉన్న మమకారంతో వెల్లటూరు గ్రామానికి చెందిన డాక్టర్ కొల్లి అరుణ్ కృష్ణ(యూఎస్ఏ కార్డియాలజీ)ఆర్థిక సహకారంతో శిబిరం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కూటమి ప్రభుత్వ ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. శిబిరం నేటి నుండి 11వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం గం 9:00ల నుంచి మధ్యాహ్నం గం 1:00 వరకు కంటి పరీక్షలు నిర్వహించబడతాయన్నారు.ముఖ్యంగా వృద్ధులు,పేద కుటుంబాలకు చెందిన పలువురు ముత్యంబిందు శస్త్రచికిత్సలకు ఎంపికై ఉచిత ఆపరేషన్ సేవలు పొందేలా వైద్య బృందం ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, గ్రామానికే శంకర నేత్రాలయ నిపుణుల సేవలు అందుకోవడం విశేషం అన్నారు. "గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు ప్రజలకు చేరువ కావడం కూటమి ప్రభుత్వ లక్ష్యం. పేదలు,వృద్ధులు నగరాలకు వెళ్లకుండా గ్రామ స్థాయిలోనే మెరుగైన వైద్యం అందించడం మా బాధ్యత"అని ఎమ్మెల్యే తెలిపారు. కంటి పరీక్ష ద్వారా ఎంపికైన వారికి కెవికెఎస్ ప్రసాదరావు నేతృత్వంలో ఉచిత లక్ష్యంతో రోగులకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా స్థానికంగా నిర్వహించబడుతుందని ప్రముఖులు ద్వారా మరియు శ్రీనివాసరావు సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. శంకర నేత్రాలయ కంటి వైద్యులు తమ సేవలను రోగులకు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన యం.పుణ్య శ్రీనివాసరావు (చినబాబు) మాట్లాడుతూ భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు,మోటూరు వారి పాలెం,తదితర గ్రామాలే కాక దూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.మొదటి రోజు 125 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వెల్లటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, పవనముక్కల సాంబశివరావు గొట్టిపాటి కృష్ణారావు, మోటూరు విన్ను, వేములపల్లి జగన్నాధరావు, నూతక్కి దినకర్ బాబు,వాకా శేషుబాబు,కొల్లి రమేష్ చౌదరి,మాజీ సర్పంచ్ బొజ్జ రవి,ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా సమాధి కి ఘన నివాళు లర్పించిన.... డొక్కా మాణిక్యవరప్రసాద్

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 03, గుడ్ ఫ్రైడే పర్వదినం పురస్కరించుకొని స్థానిక ఆనందపేట లోని సమాధులతోట ను సందర్శించి అక్కడ ఉన్న మహాకవి గుర్రం జాషువా సమాధి కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ ఆనందపేటలోని సమాధుల తోటలకువసతులు కల్పించాలని కుటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విదంగా గుర్రం జాషువ సమాధిని, ఇంటిని ఆధునికరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం జాషువా కళా పీఠం సభ్యులు అతోట



జోసఫ్ కుమార్, గద్దం ఎలీషా, దాసరి జానుబాబు, అప్పారావు, సురేష్, మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# శ్రీ సీతారామ స్వామి వారి చిన్న రథోత్సవం ఘనంగా పాల్గొన్న ప్రత్తిపాటి వెంకట కుమారి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 03: చిలకలూరిపేట: పట్టణంలో వేడుకగా జరుగుతున్న శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం చిన్న రథం తిరుణాల ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి శ్రీమతి వెంకట కుమారి విచ్చేశారు.ఆలయానికి చేరుకున్న ఆమెకు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన



అనంతరం, వెంకట కుమారి స్వయంగా శ్రీరాములవారి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# శ్రీ నిదానంపాటి మహాలక్ష్మి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 03: చిలకలూరిపేట: పట్టణంలోని రజక కాలనీలో శ్రీ నిదానంపాటి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, ప్రధాన కలశవాహనం, అమ్మవారికి పంచామృత అభిషేకం, మహా చండీయాగం, పూర్ణాహుతి మహా నివేదన, అన్నప్రసాదం పంపిణీ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌ను ఆలయ ధర్మకర్త బి. కోటేశ్వరరావు మరియు కాలనీ పెద్దలు ఆహ్వానించగా, ఆయన హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల సుభాని, పిచ్చేశ్వరరావు, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై జగన్ దొంగనాటకాలు, కపట వేషాలకు మోదీ, చంద్రబాబు తెరదించారు : ప్రత్తిపాటి

పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చి, రైతుల త్యాగాలకు సార్థకత చేకూర్చారు.

మావిగన్ ప్రతిపాదనతో జగన్ దేశవ్యాప్తంగా నవ్వులపాలయ్యారు.

రాజధానికి రూ.2లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్నది జగన్, వైసీపీ దుష్ప్రచారమే.

అజ్ఞానం, అహంకారంతో చంద్రబాబు ఆలోచనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వైసీపీ శాశ్వతంగా కనుమరుగవడం ఖాయం.

సీఎం శనగల కొనుగోళ్ల అభ్యర్థనపై కేంద్రం తక్షణమే స్పందించాలి.

ఎన్.హెచ్.167 ఏ డిజైన్ లోపాలు సరిచేసి, ప్రాణ నష్టం నివారించాలని ఎంపీ, తాను సంబంధిత అధికారుల్ని కోరాం

ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించి, విలేకరులతో మాట్లాడిన ప్రత్తిపాటి.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 03: చిలకలూరిపేట : ప్రజా రాజధానిపై పగబట్టిన జగన్ దొంగనాటకాలు, కపట వేషాలకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబులు పూర్తిగా తెరదించారని, అమరావతి నిర్మాణ భద్రత, భవిష్యత్ పై ప్రజల నమ్మకానికి పూర్తి రక్షణ కల్పించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో కూటమినాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం అమరావతి చట్టబద్ధత నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన ప్రత్తిపాటి, స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి, వారికి తినిపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పలు ప్రధానాంశాలపై స్పష్టత నిచ్చారు.

మావిగన్ తో జగన్ జాతీయస్థాయిలో నవ్వులపాలు

లోక్ సభ, రాజ్యసభల్లో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చకు అన్నిపార్టీలు ఏకగ్రీవంగా మద్దతిస్తే, జగన్ మాత్రం మతిస్థిమితం లేని వాడిలా ప్రవర్తించి, మావిగన్ ప్రతిపాదనతో జాతీయస్థాయిలో నవ్వుల పాలయ్యాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ప్రపంచం గర్వించేలా చంద్రబాబు నిర్మించ తలపెట్టిన అమరావతిపై విద్వేషం చిమ్మిన ఏకైక నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడన్నారు. భవిష్యత్ లో జగన్ లాంటి నియంత్రత్వ, అవకాశ వాద రాజకీయ నాయకులు అమరావతి కేంద్రంగా ఎలాంటి దుష్టరాజకీయాలు చేయకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చరిత్రాత్మకమైన నిర్ణయాన్ని ఆచరణలో పెట్టి, ఆంధ్రుల కలల సాకారానికి బీజం వేశాయన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం పెట్టుబడిదారులకు గట్టి భరోసా ఇవ్వడంతో పాటు, రైతుల త్యాగాలకు సార్థకత చేకూర్చిందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాజధాని ప్రాంతవాసులతో పాటు, ప్రజలు ఇకపై అమరావతిపై ఎలాంటి భయాందోళనలు లేకుండా నిశ్చింతగా ఉంటారన్నారు.

రూ. 2లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్నది జగన్, వైసీపీ దుష్ప్రచారమే

రాజధాని నిర్మాణానికి చంద్రబాబు రూ.2లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్నది జగన్ దుష్ప్రచారమేనని, వైసీపీనేతలు వాస్తవాలు తెలిసీ, తెలియనట్టు నటిస్తూ, అజ్ఞానం, అవివేకం, అహంకారంతో మాట్లాడుతున్నారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్ట్ అయిన అమరావతికి బడ్జెట్లో కూడా ప్రభుత్వం రూపాయి నిధులు కేటాయించలేదని, అలాంటప్పుడు ప్రజలసొమ్ముతో నిర్మిస్తున్నారని ఎలా చెబుతారన్నారు. చంద్రబాబు ఆలోచనలు, ఆకాంక్షలకు, ప్రజల నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నవైసీపీ త్వరలోనే కనుమరుగవుతుందని ఆయన చెప్పారు.

ఎన్.హెచ్-167ఏ డిజైన్ లోపాలపై తాను, ఎంపీ అధికారులతో మాట్లాడాం.

జాతీయ రహదారి (ఎన్.హెచ్-167ఏ) నిర్మాణంలోని లోపాలు, ముఖ్యంగా సరైన చోట అండర్ పాస్ లు నిర్మించనందున ప్రమాదాల వల్ల 7,8 మంది చనిపోయినట్టు పసుమర్రు గ్రామస్తులు తనకు తెలియచేశారని ప్రత్తిపాటి వివరించారు. వింజనంపాడు, అనంతవరం మార్గాలకు వెళ్లే క్రమంలో సరైన చోట అండర్ పాసులు లేనందువల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని వారు చెప్పారన్నారు. సమస్య తీవ్రతను గమనించి, తాను, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడినట్టు ప్రత్తిపాటి చెప్పారు. యుద్ధప్రాతిపదికన సమస్య



పరిష్కారంపై దృష్టి పెట్టాలని, వెంటనే నిర్మాణ లోపాలను సవరిస్తూ, తాజాగా అంచనాలు రూపొందించాలని అధికారులకు స్పష్టంగా తెలియచేశామని ప్రత్తిపాటి తెలిపారు.

సీఎం అభ్యర్థనపై కేంద్రం వెంటనే స్పందించాలి

నియోజకవర్గంలో శనగలు, మొక్కజొన్నల కొనుగోళ్ల సమస్యపై అధికారులతో మాట్లాడినట్టు ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 94,500 టన్నుల శనగలు కొన్నారని, ఇంకా 4 లక్షల టన్నులకు పైగా సరుకు నిల్వ ఉందని, మొత్తం కొనుగోళ్లు జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరినట్టు ప్రత్తిపాటి తెలిపారు. రైతుల ఇబ్బందులు గ్రహించే సీఎం, నేడు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు లేఖ రాశారని, సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి లేఖపై, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మద్ధతు ధరకే రైతుల వద్ద ఉన్న శనగలు, మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు.

క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు..

త్యాగం, కరుణ, ప్రేమ, దయలతో కూడిన ఏసు ప్రభువు మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని, ఆ కరుణామయుని ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని ప్రత్తిపాటి అభిలషించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రైతు నాయకులు అంబటి సోంబాబు, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, మురకొండ మల్లిబాబు, కనమర్లపూడి రమేష్, రూరల్ సీఐ సుబ్బానాయుడు, కరెంట్ డిఇ అశోక్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నిదానంపాటి మహాలక్ష్మి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 03: చిలకలూరిపేట: పట్టణంలోని 9వ వార్డ్, రజక కాలనీలో ఉన్న శ్రీ నిదానంపాటి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త కోటేశ్వరరావు ఆహ్వానం మేరకు మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, అమ్మవారికి పంచామృత అభిషేకం, మహా చండియాగం, పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసి వివరణ ఇచ్చిన నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్‌బాబు

### ఎస్పీ ఆఫీసులో లీగల్ అడ్వైజర్ నియామకంపై వివరణ ఇచ్చిన అరవింద్‌బాబు..

### స్థానిక పరిస్థితుల దృష్ట్యా అలా ప్రవర్తించానని అరవింద్‌బాబు వివరణ.

నర్సరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 03: నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని కలసి ఇటీవల జరిగిన సంఘటనపై వివరణ ఇచ్చారు. ఎస్పీ కార్యాలయంలో లీగల్ అడ్వైజర్ నియామకం సంబంధించి తాను ప్రవర్తించిన విధానం స్థానిక పరిస్థితుల దృష్ట్యా జరిగిందని ఎమ్మెల్యే అరవింద్‌బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ క్రమశిక్షణకు తాను కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు



పల్లా శ్రీనివాసరావు, ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అయన సూచించారు. అలాగే ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా ఎమ్మెల్యేలు, నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

# పక్కా ప్రణాళికలు ఉండాలి --జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ

గుంటూరు,పెన్ పవర్, ఏప్రిల్, 03: లక్ష్య సాధనకు పక్కా ప్రణాళికలు ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులతో ఆయా శాఖల ప్రగతిపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీకలవాగు, కొండవీటివాగు వంటి వరద ప్రభావిత వాగులపై స్పష్టమైన కార్యాచరణ ఉండాలని ఆదేశించారు. ఎం.ఎస్.ఎం.ఇ పార్కులను ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ మోడల్ లోహౌహౌఏర్పాటుకు నియోజక వర్గాల్లో రెండు ఎకరాల స్థలం గుర్తించాలన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగు నీరు అందించుటకు అవసరం ఉన్న అన్ని గ్రామాలను జల్ జీవన్ మిషన్ లో పెట్టుటకు అవకాశాలు పరిశీలించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ శత శాతం ఉపయోగించుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. గుంటూరు చానెల్, గుంటూరు నల్లా, పీకలవాగుల వరద తీవ్రత లేకుండా స్పష్టమైన చర్యలు చేపట్టడం, అవసరమైతే సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో ఎస్.టి.పి నిర్మాణం దిశగా ఆలోచన చేయాలని ఆదేశించారు. సజావుగా నీటి పారుదల ఉండుటకు వాగుల్లో ప్లాస్టిక్ నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజధానిలో జరుగుతున్న పనులకు మెటీరియల్ కొరత లేకుండా గనుల శాఖ అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి వర్యులతో ఈ నెల 7వ తేదీన ఉన్న జిల్లా సమీక్ష సమావేశానికి నిర్దిష్టమైన అంశాలతో సమగ్ర ప్రణాళికలను సమర్పించాలని ఆదేశించారు. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్హౌకె.మయూర్ అశోక్ మాట్లాడుతూ పీకలవాగు ఆక్రమణలకు గురికావడం వలన వరదలు వచ్చినపుడు గుంటూరు పట్టణంలో కొన్ని ప్రాంతాలు ముంపుకు గురి అవుతున్నాయని, ఆక్రమణలు ఏ మేరకు ఉన్నాయో సర్వే జరుగుతోందన్నారు. జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం మాట్లాడుతూ బండారుపల్లి ఛానెల్, గుంటూరు చానెల్, కొండవీటివాగు, గుంటూరు నల్లా, పీకలవాగులపై వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, రెవిన్యూ డివిజనల్ అధికారులు కె.శ్రీనివాస రావు, లక్ష్మీ



కుమారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి,హౌఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,హౌడి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారథి, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్ కుమార్, పర్యాటక అధికారి రమ్య, ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ. గాయత్రి దేవి, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటా. మాజీ ఎమ్మెల్యే పీఆర్కే

### వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్, పార్టీ నాయకులు ..





రెంటచింతల పెన్ పవర్, ఏప్రిల్, 03: కూటమి ప్రభుత్వం కుట్రతో పెట్టిన అక్రమకేసులో జైలుకెళ్లినప్పటికీ పార్టీని నమ్ముకుని తన వెంట నడిచిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని వైస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్.

శొంఠిరెడ్డి నర్మిరెడ్డి, రెంటచింతల మండల వైఎస్సార్ సీపీ మాజీ అధ్యక్షులు పూజల రామయ్య, పార్టీ నాయకులు మోర్తల ఉమ, యర్రెద్దు చంద్రారెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే పీఆర్కే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి వారిని దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ పోలీసులను అధికారులను అడ్డంపెట్టుకుని ఎన్ని ఇబ్బందులు పెట్టిన నియోజకవర్గ ప్రజలకు ఎళ్లవేళల అండగా ఉంటామన్నారు. ప్రస్తుత కూటమి పాలనలో సమస్యలతో అల్లాడుతున్న ప్రజలకు వైఎస్సార్ సీపీ నాయకులు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అధికారం చేపట్టిన 36 నెలల కాలంలోనే 100 శాతం హామీలను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలుచేసి దేశంలోనే ఓ చరిత్ర సృష్టించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు 23 నెలలు గడిచినప్పటికీ 2024 ఎన్నికల సమయంలో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలలో 50 శాతం కూడ అమలుచేయలేదని వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉన్నా సర్దుకునిపోయి రానున్న 2029 ఎన్నికలలో రాజన్న రాజ్యం కోసం జగనన్న నాయకత్వంలో వైస్సార్ సీపీ విజయానికి ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్.సి.యం చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట పెన్ పవర్, ఏప్రిల్, 03:ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ప్రార్థనలు చేసి,వారివిశ్వాసాన్ని గౌరవిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. గుడ్ ఫ్రైడే క్రైస్తవ మతంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన పవిత్ర దినాలలో ఒకటి. ఈ రోజు ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై త్యాగం చేసినదినంగా గుర్తుంచుకుంటారు. మానవాళి పాపాల విమోచన కోసంఆయన చేసిన త్యాగం, ప్రేమ, క్షమాభావం ఈ దినంద్వారా మనకు స్ఫూర్తినిస్తుంది.ఈ సందర్భంగా శాంతి,సహనం, ప్రేమ మరియు పరస్పర గౌరవంవంటి విలువలను మన జీవితాల్లో ఆచరించాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు.

# అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట పెన్ పవర్, ఏప్రిల్, 03:జగ్గయ్యపేట లోని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ పురుషుల విభాగం, పట్టణ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల చలివేంద్రశీ లో గోనుగుంట్ల నాగేశ్వరావు సతీమణి శారదాంబ 26వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు గోనుగుంట్ల నాగ ప్రభాకర్ వారి సతీమణి ఛాయాదేవి సౌజన్యంతో అన్నా ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజా గోపాల్ తాతయ్య చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# శుభ శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న కానుకమాత చర్చి విచారణ గురువులు రెవ. ఫాదర్ ఏరువ లూర్దు మర్రెడ్డి...





రెంటచింతల పెన్ పవర్, ఏప్రిల్, 03: యహోవా దేవుని కుమారుడైన ఏసుక్రీస్తు భూలోకంలోని పాపులను రక్షించుటకై తన రక్తం చిందించి శిలువమరణం పొందారని మేళ్ళచెరువు సహాయ గురువులు రెవ. ఫాదర్ జాన్ శేఖర్ అన్నారు. స్థానిక కానుకమాత చర్చి ఆవరణలో చర్చి విచారణ గురువులు రెవ.. ఫాదర్ ఏరువ లూర్దు మర్రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సహాయ గురువులు రెవ. ఫాదర్ ప్రసన్న కుమార్ తో కలిసి గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో భక్తులను ఉద్దేసించి మాట్లాడారు. మనందరినీ చీకటి నుంచి వెలుగులోకి తీసుకురావడానికి ప్రభువు శిలువ మరణం పొందారన్నారు.

ఏసుక్రీస్తు జన్మించుట పాపులను రక్షించుటకు మరణించుట కొరకేనని శిలువ మరణం పొందుతూ క్రీస్తు పలికిన చివరి 7 మాటలను ప్రపంచ క్రైస్తవులందరూ పవిత్ర శుక్రవారం రోజు దాన్యం చేస్తుంటా రన్నారు.

# జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గుడ్డ సంచులు పంపిణీ

## "ప్లాస్టిక్ సంచి వద్దు-గుడ్డసంచిముద్దు" అంటూ సభ్యుల ప్రతిజ్ఞ





కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 3 కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కావలి పట్టణ రైతు బజార్ సెంటర్ వద్ద అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన "ప్లాస్టిక్ రహిత సమాజం- ఉచిత గుడ్డ సంచులు పంపిణి కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. కావలి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని జి. కళ్యాణి సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కావలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అత్యధిక సంఖ్యలో గుడ్డ సంచులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కావలి పట్టణ ప్రముఖ జుచీ వైద్య నిపుణులు సి. విజయభాస్కరరావు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకి స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మనం వాడి పారేసే ప్లాస్టిక్ కవర్లు భూమిలో కలవడానికి వందల ఏళ్లు పడుతుందని, ఇది భూసారాన్ని దెబ్బతీయడమే కాక, మూగజీవుల ప్రాణాలకు కూడా ముప్పుగా పరిణమిస్తుందని వాపోయారు. అనంతరం కావలి జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 'చిన్న అడుగు సమాజంలో పెద్ద మార్పుకు నాంది' పలుకుతుందని, ప్లాస్టిక్ మహమ్మారి నుండి భూమిని కాపాడుకొని, ప్లాస్టిక్ రహిత సమాజం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. "ప్రకృతిని మనం రక్షిస్తే-ఆ ప్రకృతి మనల్ని రక్షిస్తుందని, మార్పు అనేది మనతోనే మొదలవ్వాలని", రైతు బజార్ సెంటర్ వంటి రద్దీ ప్రదేశాలలో ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. రేపటి తరానికి ప్లాస్టిక్ లేని స్వచ్ఛమైన గాలిని, నీటిని అందించడం మనందరి 'కనీస ధర్మం' అన్నారు. చివరగా జె వి వి కార్యవర్గసభ్యులు మరియు పట్టణ ప్రజలు సంయుక్తంగా "ప్లాస్టిక్ రహిత సమాజ ప్రతిజ్ఞ "తో కార్యక్రమం ముగిసినది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కావలి పట్టణ ప్రముఖ జు చీ ం వైద్య నిపుణులు సి. విజయభాస్కరరావు, జిల్లా జె వి వి కార్యవర్గ సభ్యురాలు మరియు గుడ్డసంచుల దాత జి. కళ్యాణి, గుడ్లూరు మండల విద్యాశాఖధికారి హరేరామ్, జె వి వి ఉపాధ్యక్షులు కందికట్టు. నారాయణ, శ్రీకర్ల వెంకయ్య, సి. కల్లయ్య, సంయుక్త కార్యదర్శులు సి. శారద, అమిరిశెట్టి. హాజరత్తయ్య, మండవ. వెంకటరమణయ్య, జె వి వి కార్యవర్గసభ్యులు గాదిరెడ్డి. మోరళీకృష్ణ, కత్తి. శ్రీనివాసులు, ఎస్.కె. జమీర్, ఎస్. రమణయ్య, జె వి వి శ్రేయోభిలాషి పసుపులేటి. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరులో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 3 ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అల్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో శుక్రవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే ఆత్మీయంగా కలుసుకున్నారు. ప్రజల సమస్యలను నేరుగా విన్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్‌లో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, భూమి వివాదాలు వంటి పలు అంశాలపై ప్రజలు తమ సమస్యలను వ్యక్తం చేశారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గరగా తీసుకురావడం మా లక్ష్యం. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అల్లూరు మండల అభివృద్ధిపై కూడా ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని,రహదారుల అభివృద్ధి,తాగునీటి సదుపాయాల మెరుగుదల, వ్యవసాయానికి అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు అవసరమైన నీటి వనరులు, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. రైతుల సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. రైతాంగానికి అన్ని విధాలుగా అండగా ఉంటాను" అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పలగాటి శ్రీనివాసరెడ్డి, అల్లూరు పట్టణ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణ చైతన్య, మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, రాష్ట్ర కమిటీ కార్యదర్శి రేబాల శంకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, బండి అమర్ రెడ్డి,సామంతుల కిరణ్ కుమార్ రెడ్డి,సాగునీటి సంఘం అధ్యక్షులు మేడ కృష్ణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు కలికి చంద్రశేఖర్ రెడ్డి,మండల జనసేన అధ్యక్షులు కారుమంచి కార్తీక్ శర్మ, గద్దగుంట ఎంపీటీసీ చెముకుల చంగయ్య,మండల్రూరాజూ అధ్యక్షులు,ఎందటి హరికృష్ణ, మర్రిపోయిన సురేంద్ర,ఊటు శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరావతి ఆమోదంపై బుచ్చిలో కూటమినేతల బైక్ ర్యాలీ..





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 3. అమరావతి ఆంధ్ర ప్రదేశ్ శాశ్వత రాజధాని..జయహో అమరావతి నినాదాలతో మారుమోగిన బుచ్చిరెడ్డిపాలెంలో కూటమి నేతలు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ముంబై జాతీయ రహదారి కేఎం హాస్పిటల్ వద్ద నుంచి చెన్నూరు రోడ్డు పార్కు సెంటర్ వరకు జయహో అమరావతి అంటూ నినాదాలతో, జాతీయ జెండాలను చేతపట్టి హర్షం వ్యక్తం చేశారు. భారీ ర్యాలీతో బుచ్చి పట్టణం జన సందోహంగా మారింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి రాజధానిగా చట్టబద్ధంగా ఆమోదించడం గర్వకారణం అని ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఎన్నో ఏళ్ల నాటి కల నెరవేరింది అన్నారు. రాజధాని ఆమోదానికి కృషిచేసిన ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో అన్ని పార్టీలు అందరూ అమరావతికి మద్దతు తెలిపితే ఒక వైసీపీ పార్టీ మాత్రం భిన్నంగా మాట్లాడుతుందన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడి ఇప్పుడు రాజధాని ఆమోదం పొందిన ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో కూటమి ఉన్నన్ని రోజులు జగన్ అధికారంలోకి రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ అధ్యక్షులు బెజవాడ. జగదీష్ టౌన్ అధ్యక్షులు గుత్తా. శ్రీనివాసులు బుచ్చి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎరటిపల్లి. శివకుమార్ రెడ్డి టిడిపి నాయకులు కిషోర్ బాబు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు-ఎంపీడీఓ కె.సురేష్ బాబు

నాయుడుపేట (తిరుపతి) :పెన్ పవర్ ఏప్రిల్ 3. నాయుడుపేట మండల పరిధిలోని పలు శాఖలకు చెందిన అధికారులను మండలంలోని 19 పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు అప్పగించినట్లు నాయుడుపేట ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు.ఏప్రిల్ 2వ తేదీన పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామ పంచాయతీరాజ్ అధికారి నాయుడుపేట మండలంలోని 19 పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు నాయుడుపేట ఎంపీడీఓ కె.సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.నాయుడుపేట మండలంలోని అన్నమేడు, చిగురుపాడు, గొట్టుప్రోలు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంఈఓ 2 బి.మునిరత్నం ను నియమించినట్లు తెలిపారు. అలాగే అరవపెరమిడి, పుదూరు, పండ్లూరు, చిలమత్తూరు - డిప్యూటీ ఎంపీడీఓ జి.భువనేశ్వర్ శర్మ, భీమవరం, కాపులూరు-తహసిల్దార్ ఎం.రాజేంద్ర, ద్వారకాపురం కల్లిపేడు- వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పి.గోవర్ధన్ రెడ్డి, విన్నమాల జువ్వలపాలెం-ఎస్ జి ఎస్ డబ్ల్యు మండల అధికారి ఎ.శ్రీనివాసులు, తిమ్మాజీ కండ్రిగ, పూడేరు, కూచివాడ-ఎంపీడీఓ కె.సురేష్ బాబు, మర్లపల్లి, వేమగుంట పాలెం-మండల వ్యవసాయాధికారి జె.గణేష్, మేనకూరు-మండల హార్టికల్చర్ అధికారి కె.శారద లను గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఎంపీడీఓ కె.సురేష్ బాబు తెలియజేశారు.

# నాకు ప్రాణభయం ఉంది : హర్షవీణ

రైల్వేకోడూరు : పెన్ పవర్, ఏప్రిల్, 03: 'నాకు ప్రాణభయం ఉంది, నాకు ఎలాంటి హాని జరిగినా పూర్తి బాధ్యత టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి కుటుంబం, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది' అని ఎమ్మెల్యే బాధితురాలు హర్ష వీణ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ వద్ద హర్షవీణ, ఆమె లాయర్ సాయికృష్ణ ఆజాద్, లాయర్ తమ్ముడు గోపిలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గురువారం సాయంత్రం టోల్గేట్ సమీపంలో తనపై, అడ్వకేట్ తమ్ముడు గోపిలపై జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, మరి కొంతమంది రాడ్లు, కర్రలు, కత్తులతో కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదయ్యిందని తెలిపారు.గురువారం ఉదయం టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో తాను ఎమ్మెల్యే శ్రీధర్‌పై టిడిపి ఇన్చార్జి రూపానంద రెడ్డికి ఫిర్యాదు చేసినందుకే జనసేన నాయకులు తనపై దాడి చేశారని అర్థమైందన్నారు. అడ్వకేట్ సాయికృష్ణ ఆజాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్ తన క్లైంట్ హర్షవీణను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశారని, ఈ విషయమై కోర్టులో తాము పోరాడుతున్నామని, అందులో భాగంగా కేసుకు సంబంధించిన కొన్ని వివరాల సేకరణ కోసం తను బిజీగా ఉన్నందునతన తమ్ముడు గోపిని హర్షవీణవద్దకుపంపానని, ఈ నేపథ్యంలో వారిద్దరిపై దాడి జరిగిందని వివరించారు.

# మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




చిత్తూరు,పెన్ పవర్, ఏప్రిల్ 03, చిత్తూరు కార్పొరేషన్ పరిధి గంగినేని పార్క్ వద్ద శుక్రవారం మనం ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చిత్తూరు అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడాల్ ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ..ప్రస్తుతం వేసవి తీవ్రత దృష్ట్యా పాదచారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి ఈచలివేంద్రం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే చిన్నపిల్లలకు,స్థానిక ప్రజలకు ఫ్రూట్ బాక్సులు పంపిణీ చేశారు సేవాకార్య క్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను అసిస్టెంట్ కలెక్టర్ అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ సభ్యులు యుగంధర్,జీవన్, ఢిల్లీగణేష్,రెడ్డి మస్తాన్,హరి,వర్ష దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యలు కావాలి

## నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి







నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 3. విషయం అక్షయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోడె పవన్ కుమార్ రెడ్డి ఇర్రి కృష్ణారెడ్డి వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయానికి సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేసే స్టడీ చైర్లు, ప్యాడ్స్, కాంపిటేటివ్ అందించడం జరిగింది. సందర్భంగా ట్రస్ట్ సభ్యులను జిల్లా గ్రంధాల సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ అడిగిన వెంటనే కాదనుకున్న గ్రంథాలయ అభివృద్ధిలో భావంతో సహకారం అందిస్తా మేడమ్ అని సుమారు రెండు లక్షల రూపాయలు విలువైన స్టడీ చైర్స్, ప్యాడ్స్ మరియు కాంపిటేటివ్ బుక్స్ అందించారు. బోడె పవన్ కుమార్ రెడ్డి ఇర్రి కృష్ణారెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయం సంస్థ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసు కుంటూ ఇదేవిధంగా సమాజ సేవలో వీరు ఇంకా ముందుకు సాగాలని అదేవిధంగా గ్రంధాలయ అభివృద్ధికి ఇంకా అనేక మంది దాతలు ముందుకు రావాలని కోరారు. అదేవిధంగా అక్షయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బోడె పవన్ కుమార్ రెడ్డి మరియు కృష్ణ రెడ్డి మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు మా ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్నామని, ఉదయగిరి మాజీ శాసనసభలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా గ్రంధాల సంస్థ చైర్ పర్సన్ శాంతి కుమారి అడిగిన వెంటనే మా వంతు ఈ చిన్న సహకారం అందించామని సరస్వతి దేవి సేవలో మమ్మల్ని భాగస్వాములు చేసినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అదేవిధంగా గ్రంధాలయాల్లో కాంపిటేటివ్ పరీక్షలు సిద్ధమవుతున్నటువంటి యువత ఉద్యోగం సాధించి మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. గ్రంధాలయ సంస్థ తరపున ట్రస్ట్ సభ్యులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల సెక్రెటరీ కుమార్ రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరింది

## నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి



నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 3. నెల్లూరులోని రేబలవారి వీధిలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయం దగ్గర నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి కి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత కల్పించడంతో జిల్లా గ్రంథాలయం సంస్థ తరుపున బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారిమాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిన రోజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత నిన్న కల్పించడం జరిగింది. నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ తరపున ఈరోజు అమరావతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని, ఆంధ్రుల ఆత్మ గౌరవానికి సంబంధించినటువంటి రాజధాని అమరావతి. ఈ విజయాన్ని సాధించడానికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు మరియు సహకారం అందించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మద్దతు తెలియజేసిన అన్ని పార్టీలకు అమరావతి రైతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. సమగ్రమైన నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబు నాయుడు తో సాధ్యమని సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సెక్రెటరీ కుమార్ రాజా, రీడర్స్, యువత తదితరులు పాల్గొన్నారు.

# పుర సమస్యల పరిష్కారానికి దారేదీ?

పార్వతీపురం : పెన్ పవర్,ఏప్రిల్ 3:మున్సిపాలిటీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించకుండా ప్రభుత్వాలు గత ఐదేళ్లుగా తాత్సారం చేశాయి. గడచిన ఐదేళ్లలో పట్టణ ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గాలు కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిలాయి. మున్సిపాలిటీల్లో చిన్న చిన్న సమస్యలు మాత్రమే పరిష్కరించ గలిగిన పురపాలకులు దీర్ఘకాలిక సమస్యల నుంచి గట్టెక్కించలేకపోయారు. పట్టణ ప్రజలు అనేక ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న సమస్యల పరిష్కారానికి దారి చూప లేకపోయారు. దీనికి ప్రధాన కారణం గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని పాలించిన వైసిపి, టిడిపి ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని చెప్పవచ్చు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల హామీల అమలుకు ప్రాధాన్యతచ్చిన పాలకులు పట్టణాల్లో తిష్ట వేసి ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. దీంతో మున్సిపాలిటీల్లో ఎక్కడి సమస్యలు అక్కడే అన్న చందంగా ఉన్నాయి. మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు మంజూరు చేయకపోవడంతో పరిష్కారానికి నోచుకోలేదు. పేదలకు సంక్షేమ పథకాల అమలుపై దృష్టి పెట్టిన ప్రభుత్వాలు అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వహించాయి. రెండేళ్ల క్రితం అసెంబ్లీ ఎన్నికల ముందు పట్టణ సమస్యల పరిష్కారానికి ఎన్నెన్నో హామీ లిచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యేలు కనీసం స్పందించిన దాఖలాల్లేవు.సమస్యల వలయంలో మున్సిపాల్టీలుజిల్లాలో పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీలు, పాలకొండ నగరపంచాయితీ వున్నాయి. పార్వతీపురం మున్సిపాలిటీ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత కూడా సమస్యలు స్తంభించిపోయింది.

# చిత్తూరు-తచ్చూరు మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే

**తిరుపతి, ఏప్రిల్ 3, పెన్ పవర్:** ఏపీలో ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే రెడీ అయ్యింది.. ఈ మేరకు అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చిత్తూరు నుంచి తమిళనాడులోని తచ్చూరు వరకు 116 కిలోమీటర్ల హైవే అందుబాటులోకి రానుంది. ఈ హైవే 116 కిలోమీటర్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఏకంగా 95 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి అనుసంధానం చేశారు అధికారులు.ఆంధ్రప్రదేశ్‌లో మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచి తమిళనాడును కనెక్ట్ చేసే.. చిత్తూరు-తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ట్రయల్ రన్ నిర్వహించారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఈ హైవేపైకి వాహనాలను అనునమతించారు. ఈ హైవేలో సుమారు 100 కి.మీ వేగంతో వెళితే దాదాపు గంటన్నరలోనే తమిళనాడుకు, పోర్టుకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ హైవేపైకి వాహనాలను పూరిస్థాయిలో అనుమతించనున్నారు.. టోల్ రుసుము వసూలు చేయనున్నారు. ఈ హైవే మొత్తం 116 కిలోమీటర్లు ఆరు లైన్లుగా ఉంటే.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే 95 కిలో మీటర్లు ఉంది.. మిగిలిన 21 కిలోమీటర్లు తమిళనాడులో ఉంది.చిత్తూరులోని మాపాక్షి దగ్గర ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత గంగాధర నెల్లూరు, ఎస్ఆర్‌పురం, నగరి మీదుగా కొనసాగుతుంది. అక్కడి నుంచి తమిళనాడులోని ఎంటరై ఊతుకోట్టై వరకు.. మళ్లీ అక్కడి నుంచి కట్టుపల్లి పోర్టు వరకు హైవే ఉంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను కర్ణాటక నుంచి వచ్చే భారీ వాహనాలు తమిళనాడులోని పోర్టుకు చేరుకునేందుకు వీలుగా నిర్మించారు. ఈ హైవేలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు చిత్తూరు, గంగాధరనెల్లూరు, శ్రీరంగరాజపురం, నగరి దగ్గర మాత్రమే ఉంటాయి.నగరి, ఎస్ఆర్‌పురం, అనుపల్లె, అరతల, నరసింహాపురం, పల్లిపట్టు, ఊతుకోట, కుమారరాజపేట, వీరకావేరిరాజపురం, పొందవాక్కం దగ్గర ఇంటర్ చేంజ్‌లు ఉంటాయి. ఈ హైవే దాదాపుగా పనులన్నీ పూర్తి కావడంతో ట్రయల్ రన్ నిర్వహించారు. త్వరలోనే ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేపైకి వాహనాలను అనుమతించనున్నారు. ఈ గచిత్తూరు- తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్ని 2022లో రూ.4వేల అంచనా వ్యయంతో నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి కనెక్ట్ చేశారు. ఈ హైవేతో చెన్నై, బెంగళూరు వెళ్లేవారికి ఊరట దక్కింది.బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే కూడా చిత్తూరు మీదుగా వెళుతోంది. ఇప్పటికే ఈ హైవేలో బెంగళూరు- వి.కోట మధ్య రాకపోకలకు అనుమతించారు. మొగిలి ఘాట్ దగ్గర పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ లోపు ఆ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు.. బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె, బంగారుపాళ్యం మండలం మొగిలి, గుడిపాల మండలం రామాపురం దగ్గర ఉన్నాయి.




## కార్పొరేషన్లలో పెరుగుతున్న డివిజన్లు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 3, పెన్ పవర్:** ఏపీలోని పలు కార్పొరేషన్లలో భారీగా వార్డులను పెంచుతూ కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఏపీలో అత్యధిక వార్డులు ఉన్న కార్పొరేషన్ గా మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ నిలిచింది. అక్కడ 98 నుంచి ఏకంగా 120 దాకా వార్డులు పెరిగాయి. ఆ తరువాత స్థానంలో విజయవాడ కార్పొరేషన్ ఉండబోతోంది. ఇక్కడ 64 వార్డులు ఉండేవి, వాటిని 86 వార్డులుగా పెంచారు. ఇక మూడవ స్థానంలో గుంటూరు కార్పోరేషన్ ఉంది. ఇక్కడ 57 వార్డులు ఉంటే దానికి 76 వార్డులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఏపీలో ఉన్న 13 కార్పొరేషన్లలో వరస ప్రకారం చూస్తే పెరిగిన వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరులో 54 వార్డులు ఉంటే అవి కాస్తా 72 వార్డులు అవుతున్నాయి. కర్నూల్ కార్పోరేషన్ కి 52 వార్డులు ఉంబ్టే 68 వార్డులుగా పెరుగుతున్నాయి. తిరుపతికి 50 వార్డులు ఉంటే 66 వార్డులుగా మారుతున్నాయి. కడపకు 50 వార్డులు ఉంటే అవి 66కి చేరుకున్నాయి. ఏలూరుకి 50 వార్డులు ఉంటే 62 వార్డులుగా చేశారు. అనంతపురం కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 62గా చేశారు. ఒంగోలుకి 50 వార్డులు ఉంటే 62గా, విజయనగరంలో 50 వార్డులు ఉంటే 62గా చేశారు. చిత్తూరు కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 60గా మచిలీపట్నానికి 50 వార్డులు ఉంటే 60 గా పెంచారు. ఇలా చూసుకుంటే మొత్తం పెరిగిన వార్డులు రాష్ట్రవ్యాప్తంగా 197 గా ఉన్నాయి. దీంతో ఎంతో మంది ఆశావహులకు పోటీ చేసేందుకు అవకాశం లభిస్తోంది. కార్పోరేటర్ గా కీలకమైన పదవులలో వారు కూర్చునేందుకు మహత్తరమైన చాన్స్ గా ఇది ఉండబోతోంది. కేవలం కార్పోరేషన్లకే కాదు మునిసిపాలిటీలకు కూడా వార్డులను రాష్ట్రవ్యాప్తంగా పెంచుతున్నారు. దాంతో వందకు పైగా ఉన్న మునిసిపాలిటీలలో కూడా ఈ పెంపు వల్ల అంతకు నాలుగైదింతలు అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు మొత్తం మీద చూస్తే కనుక ప్రస్తుతం పట్టణ స్థానిక సంస్థలలో ఇప్పటిదాకా ఉన్న ప్రజా ప్రతినిధులకు తోడుగా మరో ఇరవై నుంచి పాతిక శాతం అదనంగా చేరుతారు అని అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. ఎంతో మంది స్థానిక ఎన్నికల్లో పోటీకి తయారుగా ఉన్నారు. ఇపుడు వీరంతా పోటీకి బంగారు అవకాశం లభిస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రాజకీయ ఆశావహులలో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతోంది.

## తమ్ముళ్లలో అసంతృప్తి

**నెల్లూరు, ఏప్రిల్ 3, పెన్ పవర్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు అయిపోతుంది. పవర్‌లోకి వచ్చాం సరే..పదవుల మాటేమిటని తెలుగు తమ్ముళ్లు ఎదురు చూస్తూనే ఉన్నారు. నామినేటెడ్ పోస్ట్ అయినా, పార్టీ పదవి అయినా..పార్టీ కోసం పనిచేసిన వారికే ఇవ్వాలంటున్నారు. అయితే ఎన్నికలకు ముందు..ఆ తర్వాత వైసీపీతో సహా వివిధ పార్టీల నుంచి వచ్చి టీడీపీలో చేరిన లీడర్లకు..పదవులు దక్కుతుండటం..తెలుగు తమ్ముళ్లకు ఏ మాత్రం మింగుడు పడటం లేదట. అసలే కూటమి పొత్తులో భాగంగా షేరింగ్‌లో పదవులు దక్కడం లేదన్న ఫీలింగ్‌లో ఉంటే..వలస నేతలను పెద్దపీట వేస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట.తెలుగు భాషా పాతాలుమరీ ముఖ్యంగా వైసీపీ లీడర్లకు పదవులు కట్టబెట్టడాన్ని ఏ మాత్రం జీర్ణించుకోలేక ..అధిష్టానంకు ఫిర్యాదులు చేస్తున్నారట. జంపింగ్‌లను నమ్మి పదవులు కట్టబెడితే పార్టీని ముంచేస్తారని చెబుతున్నారట. దీంతో పార్టీ, లోకల్‌గా నామినేటెడ్ పదవుల భర్తీలో టీడీపీ హైకమాండ్ ఒత్తిళు ఫేస్ చేయాల్సి వస్తోందట. ఓవైపు సీనియర్లు..ఇంకోవైపు క్యాస్ట్ ఈక్వేషన్స్, మరోవైపు పార్టీ కోసం కష్టపడ్డోళు, పార్టీని నమ్ముకుని వచ్చిన నేతలు ..ఇలా అందరికి పదవులు ఇవ్వడం ఇబ్బందిగానే ఉందట.టీడీపీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో..ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉన్న అసంతృప్తి బయటపడిందని అంటున్నారు. ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికి కీలక పదవులు ఇవ్వడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారట సైకిల్ పార్టీ నేతలు. పార్టీలో సంస్థాగతంగా పదిహేను ఏళ్ల నుంచి సేవ చేస్తున్నామని..ఆస్తులను అమ్ముకుని కూడా పార్టీ కోసం ఖర్చు చేసిన నాయకులు ఉన్నారని, అలాంటి వారికి పదవులు ఇవ్వాలని సూచించారట. క్షేత్రస్థాయిలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు వంటి పదవులను వైసీపీ నుంచి వచ్చిన కొందరికి ఎమ్మెల్యేలు సిఫారసు చేయటంపై అసంతృప్తి వ్యక్తం చేశారట. తమ ఎమోషన్స్‌కు విలువ ఇవ్వకుండా పదవులు ఇచ్చేస్తే ఎలా అని క్వశ్చన్ చేసినట్లు తెలుస్తోంది.ఒకటి రెండు చోట్ల నుంచి పార్టీకి ఫిర్యాదులు కూడా అందాయట. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు పార్టీపై ప్రేమ ఉంటుందా? లేక పదవులపైనే ప్రేమ ఉంటుందో అధిష్టానం ఆలోచించుకోవాలని కూడా సూచనలు చేశారట. పార్టీని నమ్ముకుని పార్టీ కోసం త్యాగాలు చేసిన వారికి పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారట. అయితే ఎమ్మెల్యేల సిఫారసులకే పార్టీ అధిష్టానం ప్రాధాన్యం ఇవ్వడంతో సమస్య వచ్చి పడిందంటున్నారు. ఈ క్రమంలోనే కొన్ని పొరపాట్లు జరిగాయని అటు చంద్రబాబు, ఇటు లోకేశ్ అలర్ట్ అయినట్లు టాక్ నడుస్తోంది.ఇక నుంచి అలా జరగదు. మాది భరోసా అంటూ లీడర్లకు భరోసా ఇచ్చారట చంద్రబాబు, లోకేశ్. పార్టీ కోసం పని చేసేవాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు టీడీపీ అధినేత. కార్యకర్తలను దూరం పెట్టే నేతలను తాను దూరం పెడతానని తేల్చి చెప్పడం వెనుక కారణం అదేనంటున్నారు. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేశ్‌దేనని చెప్పారు. ఇక వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ హెచ్చరించడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. క్యాడర్, లీడర్లే టీడీపీ భవిష్యత్ నాయకులన్న లోకేశ్..గ్రామ స్థాయి నాయకుడు బాగా పనిచేస్తే పొలిట్ బ్యూరోలో కూర్చోబెడుతామంటున్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని కూడా చెబుతున్నారు.మొత్తం మీద లీడర్ల నుంచి వచ్చిన సజీషన్స్‌ను విన్నాకే..వలస నేతలు..ఎస్పెషల్‌గా వైసీపీ నుంచి వచ్చిన లీడర్ల విషయంలో అలర్ట్‌గా ఉండాలని లోకేశ్ సూచించారని అంటున్నారు.

## పర్ఫెక్ట్ ప్లాన్ తో పవన్...

**విజయవాడ, ఏప్రిల్ 3, పెన్ పవర్:** ట్టడం ఆయన అభిమానులకు గర్వ కారణం. అయితే పవన్ కళ్యాణ్ కేవలం ఆ పదవి ని అలంకరణ కోసం వాడుకోకుండా, తానూ బాధ్యత చేపట్టిన శాఖలకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నాడు. ముఖ్యంగా ఆయన ఆద్వర్యం లో నడుస్తున్న పంచాయితీ రాజ్ శాఖ దేశం లోనే నెంబర్ 1 స్థానం లో నిల్చింది. వైసీపీ పార్టీ ప్రభుత్వ హయాం లో 24 వ స్థానం లో ఉన్న ఈ శాఖ, ఇప్పుడు మొదటి స్థానానికి చేరుకుందంటే పవన్ కళ్యాణ్ పని తీరు ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామా సభలు ఏర్పాటు చేసి, గ్రామాల్లోని ప్రజలు చేత వాళ్లకు అవసరమయ్యే పనులన్నీ కలెక్టర్ల దృష్టికి చేర్చి, పల్లె పండుగ పేరుతో రెండు విడతల్లో పవన్ కళ్యాణ్ ఈ స్థాయి ఫలితాలను అందుకున్నాడు.అభిమానులు ఎంతసేపు సినిమా ఫ్యాన్ వార్స్ లో దూరి రికార్డ్స్ కోసం కొట్లాడుకోవడం కాకుండా, ఇలాంటి విషయాలను జనాల్లోకి తీసుకెళ్తే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఎక్కడికో వెళ్తుంది అంటూ సోషల్ మీడియా లో రాజకీయ విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ప్రతీ ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సేతత్ వికాస్ జాతీయ సంస్థ గ్రామీణాభివృద్ధి, నీటి సంరక్షణ , పారిశు ద్యం విభాగాల్లో పురస్కారాలను అందిస్తూ ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పంచాయితీ రాజ్ శాఖ లో అవార్డులు అందుకుంది. ఇప్పుడు వరుసగా రెండవసారి కూడా అవార్డులను అందుకోవడం విశేషం. ఈ సంవత్సరం అయితే పంచాయితీ రాజ్ శాఖ ఏకంగా 5 విభాగాల్లో అత్యుత్తమ ర్యాంక్ అందుకుంది. గుడ్ గవర్నెన్స్ విభాగం లో శృంగవరం పంచాయత్ మొదటి స్థానం లో నిలబడింది.అదే విధంగా వుమెన్ ఫ్రెండ్లీ పంచాయత్ గా బొక్కాసం పాలెం అనే గ్రామం కూడా మొదటి స్థానం లో నిల్చింది. పేదరికం లేని గ్రామంగా, అత్యంత ప్రమాణాలతో జీవనం సాగుతున్న గ్రామం గా చెమ్ములపల్లి పంచాయత్ 2 వ స్థానం లో కొనసాగుతుండగా, సెల్ఫ్ సఫీషియంట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ విభాగం లో గుండుమల పంచాయత్ 3వ ర్యాంక్ లో కొనసాగుతుంది. ఇక ఉత్తమ మండలం విభాగం లో అయితే కుప్పం దేశం లోనే 3 వ ర్యాంక్ సాధించింది. ఇలా పవన్ కళ్యాణ్ ఆద్వర్యం లో పంచాయితీ రాజ్ శాఖ ఎప్పుడూ చూడనంత అభివృద్ధిని చూస్తూ దేశంలోనే మన ఆంధ్ర ప్రదేశ్ ని ఆదర్శవంతమైన రాష్ట్రము గా తీర్చి దిద్దాడు పవన్ కళ్యాణ్.

# అమరావతిలో లెక్క తప్పిన వైసీపీ


**విజయవాడ, ఏప్రిల్ 2, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై వారం రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. దీనిపై కూటమి పార్టీలు చాలా దూకుడుగా రాజకీయంగా ఎత్తులు వేస్తూ గేమ్‌లో పైచేయి సాధించాయి. కానీ ఈ విషయంలో వైసీపీ మాత్రం మరోసారి సెల్ఫ్‌గోల్స్‌తో మరోసారి అబాసుపాలైంది. అమరావతి అనే ఎమోషన్‌ను క్యారీ చేయడంలో కూటమి పార్టీలు ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయిందని చెప్పవచ్చు. ఈ విషయంలో విధానం అంటూ లేకుండా వైసీపీ తీవ్రంగా విమర్శలు పాలైంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో చర్చకు వచ్చే సందర్భంలో కూడా తన వాదనను బలంగా చెప్పలేకపోయింది. అన్ని పార్టీలు ముక్తకంఠంతో అమరావతికి జై కొడితే ఒక్క వైసీపీ మాత్రమే తన స్టాండ్ ఏంటో చెప్పలేక చతికిలపడింది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతున్న టైంలో శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ, టీడీపీ లీడర్లంతా గ్యాలరీల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్‌తోపాటు లోక్‌సభ ఎంపీలంతా కూడా అక్కడ కూర్చొని చర్చ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇది చూడటానికి సాధారణ విషయమే కావచ్చు కానీ, ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ అమరావతిపై వారికి ఉన్న ఎమోషన్ ఎలాంటిదో అంటూ కితాబు ఇచ్చారు. దీని అక్కడ ఉన్న వారంతా చప్పట్లు కొడుతూ స్వాగతించారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత అందరూ లేచి సభకు నమస్కరించారు. హర్షధ్వానాలు చేశారు. అక్కడి వారంతా జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో అమరావతి అనే ఎమోషన్‌ను పార్లమెంట్‌లో క్యారీ చేయడంలో కూటమి పార్టీలు, ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయ్యింది. అందుకే అన్ని పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చారు. ఎన్డీఏ, ఇండి కూటమి పార్టీలు అన్నీ జై అమరావతి అని నినదించాయి. ఇంతటి కీలకమైన ఘట్టంలో వైసీపీ పాత్ర లేకుండా పోయింది. దీనికి ఆ పార్టీ కన్ఫ్యూజన్ స్టాండే కారణం. సందర్భానుసారం స్టాండ్ మారుస్తూ అటు పార్టీ క్యాడర్‌ను, ఇటు ప్రజలను డైలమాలో పడేసింది. అసలు అమరావతిని వ్యతిరేకిస్తున్నారో చెప్పలేదు. సమర్థిన్నారో చెప్పడం లేదు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎత్తున్న మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామనే విషయంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా మావిగన్ అంటూ సరికొత్త పల్లవి అందుకుంది. రోజుల వ్యవధిలోనే రకరకాల రంగులు మార్చి అటు సభల్లో ఇటు ప్రజల్లో చులకనైంది. తెలంగాణ ఏర్పాటుకు టీడీపీ వ్యతిరేకమా అనుకూలమా అంటే పార్టీ అధిష్ఠానం నాడు తక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. 2009లో తెలంగాణకు జై కొట్టిన తర్వాత మళ్లీ ప్లేట్ మార్చింది. ఇక్కడ ఆంధ్రప్రాంతంలో జై సమైక్యాంధ్ర నినాదం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోవాలని కోరడం, చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతం ఇలా భిన్నమైన స్టాండ్‌తో జనాలను కన్ఫ్యూజ్ చేసింది. అదే తర్వాత తెలంగాణ పార్టీ తుడిచిపెట్టుకుపోవడానికి ఒక కారణం అయ్యింది. అయితే చివరకు క్లైమాక్స్‌లో మాత్రం తెలంగాణకు అనుకూలంగా లెటర్ ఇచ్చి తెలంగాణకు జై కొట్టినా ప్రయోజనం లేకపోయింది. ఆ పార్టీపై ప్రజలకు అనుమానం అలానే ఉండిపోయింది. ఇప్పుడు వైసీపీ అదే స్థితిలో ఉంది. 2019కు ముందు అమరావతికి జగన్‌తోపాటు పార్టీ నేతలంతా జై కొట్టారు. అధికారంలోకి వస్తే టీడీపీ చేసిన దానికంటే ఎక్కువ చేస్తామనీ హామీలు ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లేట్ ఫిరాయించింది. మూడు రాజధానులు అంటూ సరికొత్త మ్యూజిక్ స్టార్ట్ చేసింది. అంతే రాజధాని ప్రాంత రైతులంతా రోడ్లపైకి వచ్చారు. అధికారంలో ఉన్న వైసీపీ నాడు వారికి పోటీగా మూడు రాజధానులు కావాలనే వాదనలో అమరావతిలోనే ప్రత్యేక ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కనీసం అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలేంటీ, మూడు రాజధానుల విధానం ఎందుకు ఎంచుకున్నామో అనే విషయాన్ని వివరించే ప్రయత్నం చేయలేదు. ఉక్కుపాదం మోపి ఉద్యాన్ని అణచివేయాలని చూశారు. వారిపై తీవ్రమైన విమర్శలు చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఇలా చేసి వారిపై సానుభూతి వచ్చేలా చేశారు. అప్పటి వరకు రాజధాని రైతులు గురించి పెద్దగా పెట్టించుకోని వారంతా కూడా తెలుసుకోవడం మొదలు పెట్టారు. డబ్బులు తీసుకోకుండా ప్రభుత్వంపై నమ్మకం భూములు ఇచ్చిన రైతుల పట్ల ప్రభుత్వం ఇలా ప్రవర్తిస్తుందా అనేలా వైసీపీ చేసింది. దీంతో అప్పటి వరకు లేని ఒక ఎమోషన్ కనెక్షన్ వారితో ఏర్పడింది. వీటికి తోడు వైసీపీ ఎత్తుకున్న మూడు రాజధానులను ముందుకు తీసుకెళ్లేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైజాగ్‌లో రుషి కొండను బద్దలు కొట్టి కట్టుకున్న ప్యాలెస్ కూడా నెగెటివ్ భావన వచ్చింది. 2024 ఎన్నికల్లో మూడు రాజధానులను ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కూడా వైసీపీ అంగీకరించడం లేదు. అలాగనే మూడు రాజధానులకు ఇప్పటికీ కట్టుబడే ఉన్నామని చెప్పడానికి కూడా ముందుకు రావడం లేదు. ఎన్నికల వరకు మూడు రాజధానులు అంటూ ప్రచారం చేసిన ఆ పార్టీ తర్వాత సైలెంట్ అయిపోయింది. అమరావతిలో అభివృద్ధి జరగడం లేదని సన్నాయి నొక్కులు నొక్కడం మొదలు పెట్టింది. ఇప్పుడు తేల్చుకోవాల్సిన వచ్చిన సందర్భంలో కూడా అసెంబ్లీకి వెళ్లకుండా, పార్లమెంట్‌లో వాదన గట్టిగా వినిపించకుండా తేలిపోయింది.అమరావతికి అనుకూలంగా ఉన్నామంటూనే బిల్లును వ్యతిరేకిస్తున్నామని అటూఇటూ కాని స్టేట్మెంట్‌తో అబాసుపాలైంది. లోక్‌సభలో, రాజ్యసభలో రెండింటిలో అన్ని పార్టీలు అమరావతి వర్ధిల్లాలంటూ దీవిస్తుంటే వైసీపీ మాత్రం శాపనార్థాలు పెట్టి బయటకు వచ్చేసింది. అన్నింటికి తోడు జగన్ చేసిన మావిగన్ కూడా తీవ్ర విమర్శలకు ట్రోలింగ్‌కు గురైంది. చంద్రబాబు విమర్శించినట్టు అమరావతి అనడం కూడా జగన్‌కు ఇష్టం లేదని అందుకే పూటకో నినాదం చేస్తున్నారని అన్నట్టుగానే వారి తీరు ఉంది. ఇలా అడుగడుగునా తప్పుల మీద తప్పులు చేస్తూ అమరావతి ప్రాంతానికే కాకుండా ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలకు వైసీపీ దూరంగా జరిగిపోయింది. అందుకు భిన్నంగా టీడీపీ. అమరావతి రాగం ఎత్తుకున్నప్పటి నుంచి వారి పార్టీ లీడర్లంతా ఒకటే మాటపై ఉన్నారు. జగన్ మూడు రాజధానుల ఎత్తుగడను కూడా లెక్క చేయకుండా అన్ని ప్రాంతాల్లో ఒకే నినాదం ఉండేలా చూసుకున్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాజధానికి పైస ఆశించకుండా రైతులు భూములు ఇచ్చిన విషయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లారు. తాత్కాలికంగా అని చెప్పి కొన్ని బిల్డింగ్స్ ఏర్పాటు చేశారు. దీనికి తోడు టీడీపీ నేతలు ఎవరూ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రయత్నించ లేదు. విజిటింగ్ లీడర్స్ అంటూ విమర్శలు ఎదురైనా వాటిని తట్టుకొని నిలబడ్డారు. అక్కడ వైజాగ్‌లో జగన్ తన కోసం ప్యాలెస్ రెడీ చేసుకోవడం, ఇక్కడ చంద్రబాబు తనకంటూ ఇంటిని నిర్మించుకోకపోవడం కూడా కలిసి వచ్చింది. సంక్షోభంలోనే అవకాశాలు వెతుక్కునే చంద్రబాబు అమరావతి రైతుల ఉద్యమం, నాటి ప్రభుత్వం వారిని చిత్రవధ చేసిన పరిణామాలను తనకు రాజధానికి అనుకూలంగా ప్రజలను ఏకం చేయడానికి చేసుకున్నారు. అమరావతి రైతులను టీడీపీ వదిలేస్తుందని ప్రచారం చేసిన వైసీపీ అక్కడి రైతులను పట్టించుకోకుండా తప్పుల మీద తప్పులు చేసింది. రైతులను పట్టించుకోదని విమర్శలు ఎదుర్కొన్న టీడీపీ మాత్రం వారిని నమ్ముకొని, ఉద్యమాలు చేసి సెంటిమెంట్‌ను రాజేసి రాష్ట్ర ప్రజలందరితో జై అమరావతి అనేలా చేసింది. రాష్ట్ర ప్రజలతోనే యావత్ దేశ ప్రజలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మాత్రమే అని నినదించేలా చేసింది. అమరావతి నినాదాన్ని పట్టుకొని టీడీపీ వంద మెట్లు పైకి ఎగబాగితే, పూటకో నినాదంతో వైసీపీ మరింత కిందికి జారిపోయింది.



# రాంగ్ ట్రాక్ లో తమ్ముళ్లు.. దారికి తెచ్చే పనిలో సీఎం

**గుంటూరు, ఏప్రిల్ 3, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య సమన్వయం కుదరడం లేదన్న విమర్శలు పెరిగిపోతున్నాయి. తాము చెప్పిన పనులు జరగడం లేదని, అధికారుల నుండి సరైన గౌరవం దక్కడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగానే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఏకంగా పది గంటల పాటు ధర్నాకు దిగడం, గదిలో బంధించుకుని నిరసన తెలపడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. తాము సిఫార్సు చేసిన వారికే పోస్టింగ్ ఇవ్వాలన్న పట్టుదల, అధికారులపై ఒత్తిడి తేవడం వంటి పరిణామాలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని పార్టీ అధిష్టానం భావిస్తోంది.ఎమ్మెల్యేల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ ఉద్రేకాలకు అడ్డుకట్ట వేసేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. ఎమ్మెల్యేలందరూ తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని, నిరంతరం ఒత్తిడికి గురవుతున్న వారు మెడిటేషన్ చేయాలని ఆయన సూచించారు. గతంలో కూడా చంద్రబాబు తన కేబినెట్ సహచరులకు, అధికారులకు ఈషా ఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం ఉంది. ఇప్పుడు మళ్ళీ అదే పద్ధతిలో ఎమ్మెల్యేల మనసులను ప్రశాంతం చేయాలని, వారు ప్రజల మధ్య సంయమనంతో ఉండేలా చేయాలని బాబు భావిస్తున్నారు.చాలామంది ఎమ్మెల్యేలు తాము గెలిచిన నియోజకవర్గాలకు మేమే కింగులం అనే భావనలో ఉండటం వల్లే ఇలాంటి ఘర్షణలు తలెత్తుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులపై హుకుం జారీ చేయడం, వారి గౌరవానికి భంగం కలిగించడం ద్వారా పనులు జరగవని, అది కేవలం అరాచకానికి దారితీస్తుందని చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. పెన్షన్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అధికారం అంటే బాధ్యత అని, అది అహంకారానికి వేదిక కాకూడదని హితవు పలికారు. ధ్యానం ద్వారా ఎమ్మెల్యేలలో ఉన్న ఆ అహంకారాన్ని తొలగించి, వారిని సేవా మార్గంలోకి మళ్లించడమే బాబు లక్ష్యంగా కనిపిస్తోంది.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పోలీస్ స్టేషన్లు, ఎస్పీ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం వంటి చర్యలు గత ప్రభుత్వం చేసిన తప్పులను గుర్తు చేస్తున్నాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈసారి కేవలం హెచ్చరికలతోనే సరిపెట్టకుండా, ఎమ్మెల్యేల పనితీరుపై నిఘా పెట్టడమే కాకుండా వారికి మానసిక వికాస తరగతులు నిర్వహించాలని ఆలోచిస్తున్నారు. ఒకవేళ ధ్యానం, యోగా వంటి శిక్షణల తర్వాత కూడా ఎమ్మెల్యేల తీరు మారకపోతే, కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టమైన సంకేతాలు పంపారు.ప్రస్తుత రాజకీయాల్లో కేవలం గెలిస్తే సరిపోదు, ప్రజల ముందు ఎలా ప్రవర్తిస్తున్నామనేది కూడా ముఖ్యమని చంద్రబాబు నమ్ముతారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలందరికీ ప్రొఫెషనల్ ట్రైనర్లతో వర్క్‌షాప్‌లు నిర్వహించే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కంటే కూడా నాయకుల ప్రవర్తనే ఎన్నికల్లో కీలకం కానుందని, అందుకే ఎమ్మెల్యేలు తమ బాడీ లాంగ్వేజ్ ను మార్చుకుని, అధికారులతో కలిసి పనిచేయాలని అధిష్టానం నిర్దేశించింది. ఈ మెడిటేషన్ మంత్రం ఎంతవరకు ఎమ్మెల్యేలలో మార్పు తెస్తుందో వేచి చూడాలి.



# రెండుసార్లు ఓడినంత మాత్రాన ప్రపంచమేమీ అంతం కాదు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర ఓటమి తర్వాత, కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కెప్టెన్ అజింక్య రహానే జట్టు సభ్యులలో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేశాడు. వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిపోయినంత మాత్రాన ప్రపంచం ఏమీ అంతం కాదని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆటగాళ్లకు ధైర్యం చెప్పాడు. గురువారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ 65 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లను ఉద్దేశించి రహానే మాట్లాడాడు. ఈ గేమ్‌లో ఎన్నో సానుకూల అంశాలు ఉన్నాయని, ముఖ్యంగా పది ఓవర్ల తర్వాత బౌలర్లు అద్భుతంగా పుంజుకుని సన్‌రైజర్స్ బ్యాటర్లను కట్టడి చేసిన తీరు అద్భుతమని ప్రశంసించాడు. కేకేఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విడుదల చేసిన వీడియోలో రహానే ఈ వ్యాఖ్యలు చేశాడు. "డ్రెస్సింగ్ రూమ్‌లో మనం ప్రతిరోజూ ఏం ఆలోచిస్తామనేదే నాకు ముఖ్యం. మన ఆటగాళ్ల ప్రయత్నం ప్రశంసనీయం. మీలో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. ఏ పరిస్థితిలోనైనా జట్టును గెలిపించగల సత్తా మీకుంది. ఆ నమ్మకాన్ని కోల్పోవద్దు" అని రహానే పేర్కొన్నాడు. భారీ లక్ష్య ఛేదనలో తొలి బంతి నుంచే బ్యాటర్లు చూపిన పోరాట

పటిమను కూడా కెప్టెన్ మెచ్చుకున్నాడు. "ప్రపంచం మన గురించి ఏమనుకున్నా పట్టించుకోవద్దు. మనపై మనకు నమ్మకం ఉంటే చాలు" అని రహానే స్పష్టం చేశాడు. కాగా, కేకేఆర్ చరిత్రలో ఒక సీజన్‌ను వరుసగా రెండు ఓటములతో ప్రారంభించడం ఇది కేవలం రెండోసారి మాత్రమే. కేకేఆర్ తన తర్వాతి మ్యాచ్‌లను ఏప్రిల్ 6న పంజాబ్ కింగ్స్‌తో, ఏప్రిల్ 9న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది.


# సన్‌రైజర్స్ కెప్టెన్సీపై చర్చ.. నాకు కూడా ఇలాగే జరిగిందంటూ ధోనీ విషయాన్ని గుర్తుచేసిన యువీ!



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేకపోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టు తాత్కాలిక కెప్టెన్‌గా ఇషాన్ కిషన్‌ను నియమించింది. ఈ నిర్ణయం క్రీడా వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. చాలాకాలంగా జట్టుతో కొనసాగుతున్న యువ ఆల్‌రౌండర్ అభిషేక్ శర్మకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారని అందరూ భావించినప్పటికీ, ఫ్రాంచైజీ యాజమాన్యం ఇషాన్ వైపు మొగ్గు చూపింది. ఈ నిర్ణయం పట్ల టీమిండియా మాజీ దిగ్గజం యువరాజ్ సింగ్ తన అసంతృప్తిని, నిరాశను బహిరంగంగా వ్యక్తం చేశాడు. అభిషేక్ శర్మకు కొన్నేళ్లుగా నెట్స్‌లో శిక్షణ ఇస్తున్న యువరాజ్ సింగ్, అతడిని కెప్టెన్‌గా ఎంపిక చేయకపోవడం సరైంది కాదన్నాడు. స్పోర్ట్స్ తక్‌తో యువీ మాట్లాడుతూ... "ఈ నిర్ణయం నన్ను కాస్త నిరాశపరిచింది. ఇషాన్ కిషన్ ఎదుగుదల అంటే నాకూ ఇష్టమే. కానీ, ఒక ఆటగాడి కోణంలో ఆలోచించండి. అభిషేక్ శర్మ ఏడేళ్లుగా ఒకే ఫ్రాంచైజీకి తన సర్వస్వాన్ని అందిస్తున్నాడు. తన రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఉంటూ, ఆ జట్టును గెలిపించాడు. అలాంటి ఆటగాడికి నాయకత్వ బాధ్యతలు ఇవ్వకపోతే, అతను ఎలాంటి మానసిక స్థితితో ఆడతాడు?" అని యువరాజ్ ప్రశ్నించాడు. అయితే, ఇషాన్, అభిషేక్ మధ్య మంచి స్నేహం ఉండటం ఈ ఎదురుదెబ్బ నుంచి కోలుకోవడానికి సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

ఈ సందర్భంగా యువరాజ్ తన కెరీర్‌లోని ఒక సంఘటనను గుర్తుచేసుకున్నారు. "2007లో భారత జట్టులో నేను వైస్-కెప్టెన్‌గా ఉన్నాను. సెహ్వాగ్, హర్భజన్ సింగ్ వంటి సీనియర్లు ఉన్నారు. కానీ, ఎక్కడి నుంచో వచ్చి ఎంఎస్ ధోనీ కెప్టెన్ అయ్యాడు. దానికి కారణాలు ఏవైనా కావచ్చు. కొందరి తలరాతలో నాయకుడిగా ఎదగాలని రాసిపెట్టి ఉంటుంది. కానీ, ఏళ్ల తరబడి జట్టు కోసం కష్టపడిన వారికి అవకాశం రానప్పుడు ఆటగాడిగా నిరాశ కలగడం సహజం" అని వివరించాడు. ఫ్రాంచైజీ నిర్ణయంతో తాను ఏకీభవించలేనని, అయితే ఇప్పుడు నిర్ణయం జరిగిపోయిందని యువరాజ్ అన్నాడు. "రేపు హైదరాబాద్ గెలిస్తే నా మాటలు తప్పని నిరూపితం కావచ్చు. కానీ, నా అభిప్రాయం ప్రకారం వారి బౌలింగ్ చాలా బలహీనంగా ఉంది. నాయకుడిగా ఎదిగేందుకు ఐపీఎల్ గొప్ప వేదిక. అభిషేక్‌కు ఆ అవకాశం ఇచ్చి ఉండాల్సింది. ఏదేమైనా ఈ నిరాశను పక్కనపెట్టి, కెప్టెన్‌కు మద్దతు ఇస్తూ, జరిగిన అవమానాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత కష్టపడి ఆడాలని అభిషేక్‌కు చెప్పాను" అని యువీ చెప్పుకొచ్చాడు.

# పంజాబ్, చెన్నై హెడ్ టూ హెడ్ రికార్డులు: లాస్ట్ 7 మ్యాచుల్లో అయ్యర్ సేనదే హవా



ఐపీఎల్ 19లో భాగంగా శుక్రవారం (ఏప్రిల్ 3) చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ తలపడనున్నాయి. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా ఈ ఆసక్తికర పోరు జరగనుంది. టోర్నీని ఓటమితో ఆరంభించిన చెన్నై సూపర్ కింగ్స్ సొంత గడ్డపై విజయంతో బోణీ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. మరోవైపు గుజరాత్?పై ఆల్ రౌండ్ షోతో అదరగొట్టిన పంజాబ్ ఘనంగా టోర్నీని ఆరంభించింది. ఇవాళ్టి మ్యాచులో గెలుపు కోసం ఇరు జట్లు ఉత్సుకతతో ఉన్నాయి. ఇదిలా ఉంటే ఐపీఎల్?లో పంజాబ్, చెన్నై ఇప్పటి వరకు ఎన్నిసార్లు తలపడ్డాయి.. టోర్నీలో ఎవరిది పైచేయి అనే విషయం తెలుసుకుందాం.

**పంజాబ్, చెన్నై హెడ్ టూ హెడ్ రికార్డులు:**

క్యాచ్ రిచ్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు 32 సార్లు తలపడ్డాయి. ఇందులో చెన్నై, పంజాబ్ చెరో 16 మ్యాచుల్లో విజయం సాధించి సమఉజ్జీవులుగా ఉన్నాయి.

అయితే, చివరి 7 మ్యాచులను పరిశీలిస్తే మాత్రం పూర్తిగా పంజాబ్?దే ఆధిపత్యం. చివరి ఏడు మ్యాచుల్లో పంజాబ్ ఆరుసార్లు గెలవగా.. చెన్నై ఒక మ్యాచులో మాత్రమే విజయం సాధించింది. టోర్నీలో అత్యధిక టైటిల్స్ గెలిచిన చెన్నైను ఈ చెత్త రికార్డ్ కలవరపాటుకు గురి చేస్తోంది. మరోవైపు చెన్నైపై ఇవాళ్టి మ్యాచులో కూడా విజయం సాధించి తమ హవా కొనసాగించాలని పంజాబ్ భావిస్తోంది.

**ఎంఏ చిదంబరం స్టేడియం పిచ్ రిపోర్ట్:**

ఎంఏ చిదంబరం స్టేడియం సాధారణంగా బ్యాటింగ్?కు అనుకూలం. ఈ పిచ్?లో యావరేజ్ స్కోర్ 173. బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకుంటే 200 నుంచి 230 పరుగులు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. దీన్నిబట్టి చూస్తే ఈ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలమనే విషయం స్పష్టంగా అర్థం అవుతుంది. దీంతో ఈ గేమ్‌లో భారీగా పరుగుల వరద పారే ఛాన్స్ ఉంది. ఇక మ్యాచ్ సాగుతున్న కొద్దీ మంచు (ఐవఫ) ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున టాస్ గెలిచిన టీమ్ ముందుగా ఫీల్డింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది.

## కృతి శెట్టి: బేబీ పింక్‌లో బాడీ - గ్లామ్ ఫోటోషూట్ & రైజింగ్ ఫిల్మ్ కెరీర్



# కథలపై బాలయ్య ఫోకస్ మారిందా?



నందమూరి బాలకృష్ణ తన తర్వాతి సినిమాల విషయంలో రూటు మారుస్తున్నారు. వరుసగా కుర్ర దర్శకులతో సినిమాలు చేయడానికి మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. రెగ్యులర్ కమర్షియల్ సక్సెస్ కాంబినేషన్స్ కంటే ఫ్యూచర్ ప్రాజెక్టుల కోసం కంటెంట్ ఉన్న కుర్ర మేకర్స్ కోసం ఫోకస్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. నందమూరి బాలకృష్ణ ప్రయోగాలు చేయడానికి సిద్ధంగానే ఉన్నా ఆ రేంజ్ కు తగ్గట్టు కథలు సిద్ధం చేసే వారు తక్కువ.

ఇక ప్రస్తుతం కొత్త కాంబినేషన్స్ పై రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే సరిపోదా శనివారం దర్శకుడు వివేకా ఆత్రేయతో ఒక క్రైమ్ థ్రిల్లర్ కథపై చర్చలు జరుపుతున్నట్లు టాక్ వచ్చింది. ఈ దర్శకుడు రజినీకాంత్ తరువాత మళ్ళీ బాలయ్యపై ఫోకస్ పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు 'నాంది' సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న విజయ్ కనకమేడల, రీసెంట్ గా బాలయ్యను కలిసి ఒక పవర్‌ఫుల్ పోలీస్ స్టోరీ వినిపించినట్లు గట్టిగా టాక్ వినిపిస్తోంది.బాలయ్యకు పోలీస్ డ్రెస్ వేయడమంటే మామూలు విషయం కాదు, అందులోనూ విజయ్ తీసే సినిమాలు చాలా సీరియస్ గా, రఫ్ గా ఉంటాయి కాబట్టి ఈ కాంబినేషన్ మీద క్లారిటీ రాకముందే అంచనాలు పెరిగిపోతున్నాయి. ?అయితే విజయ్ అల్లరి నరేష్ తో తీసిన సినిమా 'నాంది' సూపర్ హిట్ అయినా, ఆ తర్వాత వచ్చిన 'ఉగ్రం' మాత్రం బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దీంతో ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు బాలయ్య లాంటి పెద్ద హీరోను ఎలా హ్యాండిల్ చేస్తారో అన్న అనుమానాలు కొందరిలో ఉన్నాయి. కానీ విజయ్ దగ్గర మంచి కంటెంట్ ఉంటే మాత్రం బాలయ్య లాంటి మాస్ హీరో దొరికితే అది ఖచ్చితంగా వెండితెరపై ఒక రేంజ్ లో ఉంటుందని చెప్పొచ్చు.?మరోవైపు బాలకృష్ణ కూడా ఇప్పుడు చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. భారీ అంచనాలతో వచ్చిన 'అఖండ 2' అంతగా వర్కవుట్ కాలేదు. దీంతో కేవలం బిల్డప్ సీన్లు మాత్రమే ఉంటే సరిపోదని, కథలో దమ్ముండాలని బాలయ్య ఫిక్స్ అయ్యారు. అందుకే విజయ్ కనకమేడల చెప్పిన ఆ సీరియస్ పోలీస్ డ్రామా బాలయ్యకు నచ్చిందని, అందుకే ఈ ప్రాజెక్ట్ ఓకే అయ్యే ఛాన్స్ ఉందని అంటున్నారు. రొటీన్ మాస్ మసాలా కాకుండా ఏదైనా కొత్తగా ట్రై చేయాలనేది బాలయ్య ప్లాన్ కావొచ్చు.

?ప్రస్తుతానికి ఇది ఇండస్ట్రీలో నడుస్తున్న ఒక టాక్ మాత్రమే. ఇంకా అఫీషియల్ గా ఏమీ అనౌన్స్ చేయలేదు. ఒకవేళ ఈ కాంబినేషన్ సెట్ అయితే మాత్రం బాలయ్యను మరోసారి పవర్‌ఫుల్ పోలీస్ గెటప్‌లో చూడొచ్చు. విజయ్ కనకమేడల తన మార్క్ సీరియస్ కథతో బాలయ్యను ఏ రేంజ్ లో చూపిస్తారో అన్నది ఇప్పుడు అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మరి ఈ యంగ్ డైరెక్టర్ బాలయ్యను మెప్పించి షూటింగ్ మొదలుపెడతారో లేదో వేచి చూడాలి.

## శివంగి వర్మ సొగసైన లుక్స్



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965